తీన్మార్
తెలుగు దినపత్రిక

## జోషిమఠ్ గుణపాఠాలు

ఆదిశంకరాచార్యులు వారుదేశం నలుమూలలా నాలుగు మఠాలను స్థాపించారు. వాటిలో ప్రధానమైన ది కర్నాటకలోని శృంగేరీ కాగా, ఉత్తరాదిన జోషిమఠ్ ముఖ్యమైనది. జోషీర్ మఠ్‌కి కాలక్రమంలో జోషి మఠ్ అనే పేరు స్థిరపడింది. జోషి మఠ్‌కీ, సమీపంలోని భవనాలకు భద్రత లేదని 1976లోనే మిశ్రా కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది. హిమాలయ పర్వత సానువుల్లో ఉన్న ఈ మఠానికి ఆధ్యాత్మికంగా ఎంతో పేరు ఉంది. ఈ మఠాన్ని సంద ర్శిస్తే, కాశీ, రామేశ్వరం సందర్శన ఫలాన్ని పొందుతా మని హిందువుల నమ్మకం. కేదార్‌నాథ్, బదరీనాథ్‌లకు ఈ మఠం గేట్‌వే అంటే ముఖ ద్వారం వంటింది. ఈ మఠం ఇప్పుడు పగుళ్ళతో, ఏ క్షణంలోనైనా కూలిపోయే పరిస్థితి.ఏ ఒక్కరి వల్లనో, ఏ ఒక్క రోజులోనో జరిగింది కాదు. దశాబ్దాలుగా ఈ మఠాన్ని ప్రభుత్వాలు, పాలక మండళ్ళు నిర్లక్ష్యం చేస్తూ రావడం వల్ల ఈ పరిస్థితి ఏర్ప డింది. హిమాలయ పర్వత సానువుల్లో నెలకొని ఉన్న జోషి మఠ్ చేరడమే గొప్ప విజయంగా భావిస్తారు యాత్రికులు. ఎన్నో అవస్థలు పడినా అక్కడ సరైన వసతి సదుపాయం లేకపోవడం ఒక కారణమైతే, సరైన ఆదర ణ లేకపోవడం రెండో కారణం.జోషి మఠ్‌కి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. కేదార్ నాథ్, బదరీనాథ్ యాత్రలు చేసేవారు ఈ జోషి మఠ్‌ని తప్పని సరిగా సందర్శిస్తారు.ఈ మఠాన్ని సందర్శించక పోతే తమ యాత్ర పూర్తి కాదని వారి నమ్మిక. ఏటా వేలాది మంది యాత్రికులు సందర్శించే ఈ పవిత్ర క్షేత్రాలకు తగిన రక్షణ లేదు. ఈ క్షేత్రాల స మీపంలోనే అక్రమ తవ్వకాలు, కట్టడాల నిర్మాణాలు జరుగుతున్నా యి. పర్వత సానువులపై ఏపాటి పట్టు ఉంటుందో ఊహించడం కష్టం కాదు. అయినప్పటికీ, అక్రమంగా ప్రభుత్వాలకు తెలియకుండా తవ్వకాలు జరుగుతున్నా యి. కొన్ని తవ్వకాలు అక్కడి అధికారుల ఆమోదంతోనే జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్షేత్రాలకు వచ్చే ఆదాయాన్ని వాటి పునరుద్ధరణ లేదా, జీర్ణోద్ధరణ కు ఖర్చు చేస్తే చాలు. కానీ, అలాకూడా జరగడం లేదు. మఠాలు, గుళ్ళు, గోపురాలకు వచ్చే ఆదాయంలో మూడొంతులు స్వాహా అవుతున్నట్టు ఆరోపణలు వస్తు న్నాయి. పైగా, ఇలాంటి పవిత్రమైన ప్రదేశాల వద్ద అసాంఘికమైన కార్యకలాపాలు జరుగుతున్నట్టు కూడా ఆరోపణలు తరచు వస్తున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చార్‌ధామ్ యాత్ర కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ, పవిత్రమైన ఈ జోషిమఠ్ ప్రాంతం అభివృద్ధి కోసం కృషి చేయడం లేదని విమర్శించే ముందు, ఈ మఠ్ పాలక మండలి, రాష్ట్ర ప్రభుత్వం పాత్రను కూడా నిశితంగా పరిశీలించాల్సి ఉంది. అవిభక్త ఉత్తరప్రదేశ్‌లో ఈ మఠ్ నిర్లక్ష్యానికి గురి అయింది. ఉత్తరాఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దీనికోసం శ్రద్ధ తీసుకోవడం ప్రారంభించింది. అయితే, అప్పటికే ఈ ప్రాంతంలో భవనాలు పగుళ్ళు తీశాయి. పునాదులు గుల్లబారిపోయాయి. ఈ మఠం సమీపంలో 4,500 భవనాలు, ఇళ్ళు ఉండగా, వీటిలో 600 వరకూ బీటలు వారాయనీ, ఆ భవనాలు ఏ క్షణంలోనైనా కూలిపోవ చ్చని నిపుణులు నిగ్గు తేల్చారు. జోషిమఠ్ ప్రమాదకర పరిస్థితులలో ఉందని తెలియగానే ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, విపత్కర నివారణ విభాగం నిపుణలతోనూ చర్చలు జరిపి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. జోషిమఠ్ సందర్శించేవారికి రక్షణ కల్పించేందుకు తక్షణ చర్యలకు, ప్రత్యామ్నాయా లను సూచించాలని నిపుణులను ఆదేశించారు. ఉత్తరా ఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ దామి ఇప్పటికే ఆ మఠాన్ని సందర్శించి నిపుణులతో చర్చించారు. జోషి మఠ్‌కి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. కేదార్ నాథ్, బదరీనాథ్ యాత్రలు చేసేవారు ఈ జోషి మఠ్‌ని తప్పని సరిగా సందర్శిస్తారు.ఈ మఠాన్ని సందర్శించక పోతే తమ యాత్ర పూర్తి కాదని వారి నమ్మిక. ఏటా వేలాది మంది యాత్రికులు సందర్శించే ఈ పవిత్ర క్షేత్రాలకు తగిన రక్షణ లేదు. ఈ క్షేత్రాల స మీపంలోనే అక్రమ తవ్వకాలు, కట్టడాల నిర్మాణాలు జరుగుతున్నా యి. పర్వత సానువులపై ఏపాటి పట్టు ఉంటుందో ఊహించడం కష్టం కాదు. అయినప్పటికీ, అక్రమంగా ప్రభుత్వాలకు తెలియకుండా తవ్వకాలు జరుగుతున్నా యి. కొన్ని తవ్వకాలు అక్కడి అధికారుల ఆమోదంతోనే జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్షేత్రాలకు వచ్చే ఆదాయాన్ని వాటి పునరుద్ధరణ లేదా, జీర్ణోద్ధరణ కు ఖర్చు చేస్తే చాలు. కానీ, అలాకూడా జరగడం లేదు. మఠాలు, గుళ్ళు, గోపురాలకు వచ్చే ఆదాయంలో మూడొంతులు స్వాహా అవుతున్నట్టు ఆరోపణలు వస్తు న్నాయి. పైగా, ఇలాంటి పవిత్రమైన ప్రదేశాల వద్ద అసాంఘికమైన కార్యకలాపాలు జరుగుతున్నట్టు కూడా ఆరోపణలు తరచు వస్తున్నాయి. ఉత్తరాఖండ్‌లో సంభ వించిన వరదల్లో కేదార్‌నాథ్, బదరీనాథ్ ప్రాంతాలు రెండేళ్ళ క్రితం ఎంత దారుణంగా దెబ్బతిన్నాయో దృశ్య మాధ్యమాల్లో జనం అంతా వీక్షించారు. ఈ యాత్రకు వెళ్ళిన వారు వరదల్లో చిక్కుకోవడం ఒక ఎత్తు అయితే, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం ఎన్‌డిఆర్ఎఫ్ వంటి కేంద్ర ప్రభుత్వ దళాలకు ఎంతో కష్టమైంది. జోషి మఠ్‌తో పాటు ఉత్తర కాశీ, నైనిటాల్ వంటి ప్రాంతాలకు ముప్పు ఉందని రెండు దశాబ్దాల నుంచి హెచ్చరిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని కుమౌన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ బహదూ ర్ సింగ్ తెలిపారు.జోషిమఠ్ ప్రాంతం కుంగిపోవడా న్ని జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలని ద్వారాకా పీఠాధిపతి దేశంలోని పలు హిందూ సంస్థలూ కోరాయి. పగుళ్ళు తీసిన ఇళ్ళల్లోని వారిని తాత్కాలికంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి శాశ్వత ఆవాసాలు కల్పించాలి.

## పులుల స్థావరంలో పక్షుల సందడి...!


జన్నారం: పక్షి ప్రేమికుల మనసు దోచుకుంటూ కిలకిలరావాలు చేస్తూ అడవులకే అందాన్నిస్తున్నాయి. గతేడాది ఫిబ్రవరిలో నిర్వహించిన బర్డ్‌వాక్‌తో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కవ్వాల్ పేరు మారుమోగి పోయింది. అదే ఉత్సాహంతో ఈ ఏడాది ఫిబ్రవరి 4, 5 తేదీలలో మొదటి విడత, 18, 19 తేదీలలో రెండో విడత బర్డ్‌వాక్ నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి 70 మంది పక్షి ప్రేమికులు రెండు రోజుల పాటు పర్యటిస్తూ పక్షులను చిత్రీకరించారు. రెండో రోజు నిర్మల్ జిల్లా పాలనాధికారి వరుణ్‌రెడ్డి ఆయన సతీమణి, కుమురంభీం జిల్లా అదనపు పాలనాధికారి చాహత్ బాజ్‌పాయి హాజరై పక్షిప్రేమికులతో కలిసి అడవుల్లో కలియతిరిగారు. డీసీఎఫ్ మాధవరావును వారు అభినందించారు. రెండు రోజుల పర్యటన ఆదివారం మధ్యాహ్న భోజనం అనంతరం ముగిసింది. నేను కరీంనగర్ జిల్లా నుంచి వచ్చాను. కవ్వాల్‌కు రావడం ఇదే మొదటిసారి. తాడోబాకు గతంలో వెళ్లాను అక్కడి కంటే కవ్వాల్ అందాలు చాలా బాగా నచ్చాయి. కొత్త అనుభూతినిచ్చింది. కవ్వాల్ మీద ఒక డాక్యుమెంటరీ చేయాలని ఉంది. అనేక రకాల పక్షులను కెమెరాలో బంధించాను. బర్డ్‌వాక్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరిలోనూ ప్రకృతిని కాపాడుకోవాలనే ఆలోచన కలుగుతుంది. కవ్వాల్‌లో పర్యటించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇంత చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అటవీ అధికారులకు అభినందనలు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలి. స్థానికంగా ఉండే ప్రజలను సైతం కవ్వాల్‌లో పర్యటించి ఇక్కడి అందాలు తిలకించేలా ప్రోత్సహిస్తే బాగుంటుంది. కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రాన్ని నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం. గోండుగూడ బేస్‌క్యాంపు, కామన్‌పల్లి, మల్యాల్ వాచ్‌టవర్, బైసన్‌కుంట వద్ద పర్యాటకుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించాం.



ముఖ్యంగా జంతువుల కోసం నీటి సదుపాయం, శాకాహార జంతువులకు అవసరమై గడ్డి క్షేత్రాలను ఎంతో కష్టపడి అభివృద్ధి పరిచాం. ఇప్పుడు కవ్వాల్ ఇతర దేశాలను ఆకట్టుకుంటోంది. త్వరలోనే ఇక్కడికి పులుల సైతం వస్తాయి. నేను కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లోనే ఫీల్డ్ బయాలజిస్ట్‌గా పని చేస్తున్నాను. బర్డ్‌వాక్‌తో పట్టణ ప్రజలకు ప్రకృతిపై చక్కని అవగాహన కలుగుతుంది. అడవిలో పర్యటించే అరుదైన అవకాశం దక్కుతుంది. అంతేకాకుండా తరచుగా ఇలాంటి కార్యక్రమాలకు హాజరైతే ఆరోగ్యం గానూ ఉంటారు.

## జాబ్‌కార్డుతో ఆధార్ అనుసంధానం..

ఆసిఫాబాద్,:ఉపాధిహామీ పథకంలో పారదర్శకత కోసం కేంద్రం తాజాగా మరో మార్పు చేసింది. కూలీల జాబ్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని ఆదేశిం చడంతో అధికారులు ఆ దిశగా చర్యలు మొదలుపెట్టారు. జిల్లాలో ప్రస్తుతం తపాలాశాఖ, బ్యాంకులద్వారా కూలీ డబ్బులు చెల్లిస్తున్నారు. తపాలా చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతుం డటం, ఒక్కోసారి ఇతర ఖాతాల్లో డబ్బులు జమ కావడం వంటివి జరుగుతున్నాయి. ఇలాంటి పొరబాట్లకు అడ్డుకట్ట వేసేలా కేంద్రం ఆధార్ అనుసంధాన చెల్లింపు విధానాన్ని తెరపైకి తెచ్చింది. ఫిబ్రవరి నుంచి కొత్త విధానంలోనే చెల్లింపులు జరిగేలా ఆదేశాలు జారీ చేసింది. ఉపాధిహామీ పథకం అమలులో పారదర్శకత కోసం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టింది. తాజాగా కూలీ డబ్బులు చెల్లింపు విషయంలో ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేసింది. మొదట ఉపాధి పనులకు వచ్చేవారి జాబ్‌కార్డుల్లోని సభ్యులకు సంబంధించి అనుసంధానం చేయాలని ఆదేశించింది. జిల్లాలో 1,80,500 మంది కూలీలకు మొదట అనుసంధానం చేయాలని లక్ష్యం నిర్దేశించింది. దీంతో క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, మేట్లు కూలీల ఆధార్, జాబ్‌కార్డుల వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. ఇప్పటి వరకు 1,19,081 మందివి అనుసంధానం కోసం అంతర్జాలంలో నమోదు చేశారు. ఇంకా 56,654 మందివి నమోదు చేయాల్సి ఉంది. మృతిచెందిన వారి వివరాలను తొలగిస్తున్నారు. ఈ నెల చివరి



వరకు ఇవి పూర్తయితే.. వచ్చేనెల నుంచి ఆధార్ అనుసంధాన విధానంలో కూలీ డబ్బుల చెల్లింపులు జరుగుతాయి. అనుసంధానం కాకుంటే నిలిచిపోయే అవకాశం ఉంది. జిల్లాలో మేజారిటీ కూలీలకు తపాలాశాఖ ద్వారా ఉపాధి కూలీ డబ్బులు చెల్లిస్తున్నారు. కొన్ని మండలాల్లో 4 నుంచి 5 గ్రామపంచాయతీలకు ఒకే బీపీఎం కూలీ డబ్బులు చెల్లిస్తున్నారు. వేల సంఖ్యలో కూలీలు ఉండటంతో.. చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. పైగా కొన్నిచోట్ల కూలీల నుంచి కమీషన్ తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇవే కాకుండా నకిలీలకు అడ్డుకట్ట పడుతుంది. ఆధార్ అనుసంధానంతో నిజమైన కూలీ ఖాతాలోకే డబ్బులు చేరనున్నాయి.

## సమస్యల దరువు.. అసౌకర్యాల చదువు

నిర్మల్ : ప్రభుత్వం ఒక పక్క విద్యాభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో సరైన వసతులు కరవై విద్యార్థులు పలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. 2016లో వసతి గృహాలు ఏర్పాటు చేసినా ఇప్పటికీ అద్దెభవనాల్లోనే కొనసాగుతున్నాయి. వీటి కోసం నెలకు రూ.లక్షల్లో అద్దె రూపంలో చెల్లిస్తున్నారు. విద్యాబోధన బాగుండడంతో రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో చేరేందుకు ఏటా విద్యార్థులు పోటీపడ్తున్నారు. అయితే సరైన మౌలిక వసతులు కరవై పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇరుకైన గదుల్లో, అరకొర వసతుల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. అవసరమైన సామగ్రిని సరఫరా చేసినా స్థలాభావంతో వాటిని సమకూర్చుకోలేకపోతున్నారు. ఈ విద్యా సంవత్సరం అదనంగా జిల్లాకు మహాత్మా జ్యోతిబాపులే గురుకుల బాలుర డిగ్రీ కళాశాల ఆలస్యంగా మంజూరు కావడంతో కేవలం 23 మంది మాత్రమే ప్రవేశాలు పొందడంతో వీరిని హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో చేర్పించారు. సమస్యలపై పలుమార్లు సంబంధిత విద్యాలయాల వారు ప్రజాప్రతిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. ఈ విషయంపై శాఖల అధికారులను సంప్రదించగా నివేదికలను ఉన్నతాధికారులకు విన్నవించామని సమాధానం ఇస్తున్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకొని సమస్యలు తీర్చాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, పోషకులు కోరుతున్నారు. కార్పొరేట్ తరహాలో కనిపిస్తున్న



ఇది నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ గురుకుల విద్యాలయం అద్దె భవనం. విద్యా బోధనలో, ఫలితాల్లో ప్రత్యేకతను కనబరుస్తున్నా.. సౌకర్యాల కొరతతో విద్యార్థినులు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. 2016లో వివిధ గ్రూపులతో అందుబాటులోకి తీసుకొచ్చినా గదుల కొరత కారణంగా ఒక కోర్సును తగ్గించే పరిస్థితినెలకొంది. ఒక్కో సంవత్సరం విద్యార్థినులకు ఏడు గదుల చొప్పున కేటాయించగా వాటినే డార్మెటరీలుగా, తరగతి గదులుగా వినియోగించుకుంటున్నారు. డ్రైనేజీ సరిగాలేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. గతంలో మహిళా ప్రాంగణం సమీపంలో సొంత భవనంకోసం స్థల సేకరణ చేసినా.. ఇప్పటి వరకు నిర్మించలేదు.

## నారుమడి.. రైతుల్లో అలజడి

కాసిపేట:రాష్ట్రంలో రైతులకు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు 24 గంటల పాటు ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం రోజుకు 8 గంటలే సరఫరా అవుతోందని, పంటలు సాగు చేసుకున్న రైతుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకే బోరుబావి నమ్ముకున్న రైతులకు పంటకు నీరు అందక తిప్పలు పడుతున్నారు. మరికొంత మంది ఏకంగా సాగు తగ్గిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో దాదాపు 98,000 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఇందులో బోరుబావులను నమ్ముకొని దాదాపు 44 వేల మంది రైతులు ఉన్నారు. వీరిలో ఒకే బోరుబావితో పది ఎకరాల వరకు సాగు చేసుకుంటున్న రైతులు ఉన్నారు. వీరికి రోజుకు 8 గంటల విద్యుత్తే వస్తుండటంతో సాగు నీరు అందక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు అందిస్తున్న విద్యుత్తుతో రెండు ఎకరాలకు నీరు అందడమే గగనం అవుతుందని చెబుతున్నారు. జిల్లాలో యాసంగి వరి సాగు బోరుబావులపైనే ఎక్కువ సాగవుతోంది. ఇప్పటికే రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. నారు మడులు సిద్ధం చేయడానికి దుక్కి దున్నడం పనులు చేపడుతున్న రైతులకు నీరు అందక తిప్పలు పడుతున్నారు. రోజుకు 8 గంటల విద్యుత్తు సరఫరాతో ఎకరం నారు మడులకే నీరు అందుతుందని చెబుతున్నారు. దీంతో పనుల్లో ఆలస్యం అవుతుందని ఆవేదన చెందుతున్నారు. రానున్న వేసవి కాలంలో ఎండలు తీవ్రతరం అవుతుంటే మరింత నీటి వినియోగం పెరుగుతోంది. చివరకు నీటి ఎద్దడి ఏర్పడితే పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. వీటితో సాగు సైతం తగ్గే అవకాశం లేకపోలేదు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం



5.30 గంటలకు త్రీఫెజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నామని నెన్నెల ఏఈ మల్లయ్య తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే సమాచారం మేరకు విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్నారు. నాకున్న నాలుగు ఎకరాల్లో వరి సాగు చేస్తున్న గతంలో 24 గంటల విద్యుత్తు సరఫరా అయ్యేటప్పుడు మూడు రోజుల్లో నాటు వేయడం పూర్తయ్యేది. ఇప్పుడు విద్యుత్తు సమస్య ఏర్పడటంతో పొలం దుమ్ము చేయడానికి దాదాపు 15 రోజుల సమయం పట్టింది. నాటుకే 15 రోజుల సమయం పట్టింది. దీంతో నారు ముదిరి దిగుబడిపై ప్రభావం చూపే అవకాశముంది. వచ్చే వేసవికాలంలో నీరు ఎక్కువ అవసరం ఉంటుంది. ప్రభుత్వం దృష్టి సారించి 24 గంటల విద్యుత్తును అందించాలని కోరుతున్నా.

## నర్మదా లోయలో 256 డైనోసార్ గుడ్లు



భోపాల్ : సుమారు 6.6 కోట్ల సంవత్సరాల క్రితం భూమి మీద తిరుగాడిన డైనోసార్‌ల గుడ్లను, గూళ్లను గుర్తించినట్లు దిల్లీ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్‌కు చెందిన శిలాజ శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ వివరాలు పీఎల్ఓఎస్ ఒన్ జర్నల్‌లో ఈ వారం ప్రచురితమయ్యాయి. ఆ అధ్యయనం ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని నర్మదా నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న బాగ్, కుక్షి ప్రదేశాల్లో జరిపిన తవ్వకాల్లో పొడవాటి మెడతో ఉండే శాకాహారులైన టైటానోసార్‌లకు చెందిన 256 గుడ్లు, పలు గూళ్లు బయటపడ్డాయి. అసాధారణ రీతిలో ఇక్కడ వీటి నివాసాలు బాగా దగ్గర దగ్గరగా ఉన్నాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇక్కడ లభించిన గుడ్లన్నీ బహుళ పెంకులతో నిర్మితమై ఉండడాన్ని వారు గమనించారు. పొదగడానికి అనువైన పరిస్థితులు లేనపుడు తల్లి తన గుడ్లను అండవాహికలోనే ఉంచుకోవడంతో.. పెంకుమీద పెంకు ఏర్పడి ఉంటుందని భావిస్తున్నారు.

## శిథిల భవనాలు.. ఆకతాయిలకు అడ్డాలు




కాగజ్‌నగర్:పట్టణంలోని ఈఎస్ఐ ఆసుపత్రి పరిధిలోని రెండు డిస్పెన్సరీలు, పలు వైద్య, సిబ్బంది క్వార్టర్లు నిర్వహణ లేక నిరుపయోగంగా మారడంతో అందులో యువత మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు సర్దార్‌బస్తీ ఏరియా– చింతగూడ సమీపంలోని ఓ ప్రభుత్వ పాఠశాల భవనం, ఆర్ఆర్ఓ కాలనీలోని క్వార్టర్లు శిథిలమయ్యాయి. పెట్రోల్‌పంపు ఏరి యా, బోరిగాం శివారు ప్రాంతాల్లోని పలువురు స్థిరాస్తి వ్యాపారులు ప్లాట్ల కోసం పిచ్చిమొక్కలను తొలగించి స్థలాన్ని చదును చేసి, క్రయవిక్రయాలు జరిపారు. ఆ స్థలాల్లో నిర్మాణాలు లేక రాత్రి వేళల్లో ఆకతాయిలు అడ్డాలుగా మార్చుకున్నారు. మద్యం తాగడంతోపాటు, సిగరేట్లు, గంజాయి, జూదం ఆడుతుంటారు. దీంతో చాలామంది యువత వ్యసనాలకు బానిసవుతున్నట్లు సమాచారం. సమీపంలోని కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, స్పందన కరవైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి, పెట్రోలింగ్ ముమ్మరం చేసి ఆకతాయిల ఆటకట్టించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## ఏడేళ్లుగా పూర్తికాని మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్

మహాముత్తారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపహాడ్ మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఆఫీసర్ల అలసత్వం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. మోడల్ స్కూల్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణం కోసం ప్రభుత్వం రాజీవ్ విద్యామిషన్ నుంచి రూ. 1.28 కోట్లు మంజూరు చేసింది. పనులకు 2016 ఏప్రిల్ 9న అప్పటి మంథని ఎమ్మెల్యే పుట్ట మధు శంకుస్థాపన చేశారు. ఏడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పనులు కాలేదు. దీంతో స్టూడెంట్లు 15 నుంచి 30 కిలోమీటర్లు ప్రయాణించి స్కూల్‌కు వస్తున్నారు. టైంకు ఆర్టీసీ బస్సులు రాక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించడంతో ఒక్కో స్టూడెంట్ రూ. 1000 నుంచి రూ. 1500 ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో తమపై భారం పడుతోందని స్టూడెంట్లు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఆఫీసర్లు స్పందించి హాస్టల్ బిల్డింగ్ కంప్లీట్ అయ్యేలా చూడాలని కోరుతున్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న పీహెచ్‌సీ సబ్‌సెంటర్ నిర్మాణ పనులు నెలలు గడుస్తున్నా ముందుకు సాగడం లేదు. కాలనీలో సబ్‌సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేసింది. 7 నెలల కింద ఎమ్మెల్యే రాజయ్య శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో సబ్‌సెంటర్ పనులు బేస్‌మెంట్ స్థాయిలోనే ఆగిపోయాయి. సబ్ సెంటర్ ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తుండడంతో సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసర్లు స్పందించి సబ్ సెంటర్ నిర్మాణ పనులుత్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పరీక్షలతో సరి.. శస్త్ర చికిత్సల మాటేదీ..?

నారాయణపేట :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి రెండో విడత కంటివెలుగు కార్యక్రమం జిల్లాలో మొక్కుబడిగా సాగుతోంది. పట్టణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో కేవలం కంటి పరీక్షలు చేయడం తప్ప శస్త్ర చికిత్సల మాటే లేకపోవడంతో దృష్టిలోపం ఉన్నవారు నిరుత్సాహానికి గురవుతున్నారు. అవసరం ఉన్న అందరికీ కళ్లద్దాలు కూడా అందించడం లేదని విమర్శిస్తున్నారు. కేవలం పరీక్షలు చేయడానికే ప్రత్యేక శిబిరాలు ఎందుకంటూ పెదవి విరిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి 18న కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించారు.

మొత్తం 24 శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సెలవు దినాలు, శని, ఆదివారాలు మినహా అన్ని పని దినాల్లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగిస్తున్నారు. దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి వెంటనే అద్దాలు పంపిణీ చేస్తున్నారు. దూరపు చూపు బాధితుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఒక్కో శిబిరంలో రోజుకు 120 నుంచి 140 మందికి పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,21,353 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 15,958 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయగా.. దూరపు చూపు ఉన్న 9,642 మందికి కళ్లద్దాల కోసం ఆన్‌లైన్‌లో సి ఫార్సు చేశారు.

# హైబ్రీడ్ మక్కా.. లాభాలు పక్కా



కరీంనగర్,: మక్క విత్తనోత్పత్తిలో కరీంనగర్ జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. అనేక ప్రైవేట్ సీడ్ కంపెనీల ఏజెంట్లతో ఒప్పందాలు కుదుర్చుకుని జిల్లాలోని ఆరు మండలాల్లో పెద్ద మొత్తంలో విత్తనోత్పత్తి చేస్తున్నారు. సాధారణంగా హుజూరాబాద్ డివిజన్‌లో ప్రతి యాసంగిలో మక్క అత్యధికంగా సాగు చేస్తారు. ఇల్లందకుంట, వీణవంక, జమ్మికుంట, సైదాపూర్, హుజూరాబాద్ మండలాల్లో ఎక్కువగా సాగవుతుంది. ఈ యాసంగిలో జిల్లా లో మొత్తం 19,861 ఎకరాల్లో సాగు చేయగా, ఈ ఐదు మండలాల్లోనే 70 శాతానికిపైగా అంటే 13,994.24 ఎకరాల్లో సాగు చేశారు. హైబ్రీడ్‌కు కేరాఫ్‌గా నిలిచిన వీణవంకలో 90 శాతం రైతులు హైబ్రీడ్ మక్కజొన్న విత్తనోత్పత్తి చేస్తున్నారు. ఈ మండలంలోని భేతిగల్, మామిడాలపల్లి, ఎల్బా క, గంగారం, రెడ్డిపల్లి, హిమ్మత్‌నగర్, కోర్కల్, దేశాయ్‌పల్లి, కిష్టంపేట తదితర గ్రామాల్లో రైతులు ఎక్కువగా ఈ హైబ్రీడ్ మక్కను సాగు చేస్తున్నారు. ఈ మండలంలో 2,946.26 ఎకరాల్లో మక్క సాగైతే ఇందులో కేవలం 10 శాతం మాత్రమే సాధారణ మక్కజొన్న ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇటు ఇల్లందకుంట మండలంలో 5,371.15 ఎకరాల్లో మక్క సాగైంది. ఇక్కడ 50 శాతం రైతులు ముఖ్యంగా బూజునూరు, వంతడుపుల, పాతర్లపల్లి, రాచపల్లి గ్రామాల్లో హైబ్రీడ్ మక్క సాగు చేస్తున్నారు. జమ్మికుంట మండలంలో 50-60శాతం మంది రైతులు 2,957.21 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ముఖ్యంగా కోరపల్లి, విలాసాగర్, వావిలాల, నగురం, పాపక్కపల్లి గ్రామాల రైతులు ఎక్కువగా హైబ్రీడ్ మక్క సాగు చేస్తున్నారు. సైదాపూర్ మండలంలో దాదాపు 30 శాతం రైతులు ముఖ్యంగా రాంచంద్రాపూర్, ఎలబోతారం ఆ చుట్టుపక్కల గ్రామాల్లో హైబ్రీడ్ మక్కను 2,285.32 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. హుజూరాబాద్ మండలంలో ఈ సారి కేవలం 434.30 ఎకరాల్లో మక్క సాగైంది. ఇందులో 50 శాతం రైతులు హైబ్రీడ్ సాగు చేసినట్లు తెలుస్తోంది. జిల్లాలోని ఈ మండలాలే కాకుండా యాసంగిలో హైబ్రీడ్ మక్కసాగుకు అనువైన ప్రాంతాలుగా ఉన్న మానకొండూర్, శంకరపట్నం మండలాలను కూడా విత్తనోత్పత్తి కంపెనీలు ఎంపిక చేసుకుంటున్నాయి. జిల్లాలో వరితో పాటు మక్క విత్తనోత్పత్తిలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంది. వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో విత్తనోత్పత్తి జరిగినా అవి కరీంనగర్ జిల్లా తర్వాతనే ఉన్నాయి. యాసంగిలో విత్తనోత్పత్తికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉ ండడం, విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులో ఉండడం, నీటి వసతి కలిగిన భూములు ఎక్కువగా ఉండడంతో అనేక విత్తన కంపెనీలకు కరీంనగర్ జిల్లా నిలయంగా మారింది. ముఖ్యంగా వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కంపెనీలకు చెందిన ఆర్గనైజర్లు అత్యధికంగా ఉన్నారు. మహికో, నూజివీడు, బయోసీడ్, మహేంద్ర, అగ్రీ సీడ్స్ వంటి 40కిపైగా కంపెనీలు ఈ ప్రాంతంలో సీడ్ ఉత్పత్తి చేస్తున్నాయి. మూల విత్తనం సరఫరా చేస్తున్న ఈ కంపెనీలు వచ్చిన దిగుబడిని పూర్తిగా కొనుగోలు చేస్తున్నాయి. ప్రతి సీజన్‌కు ముందు ఆయా కంపెనీల ఆర్గనైజర్లు రైతులకు మధ్య జరిగే అగ్రిమెంట్ ప్రకారం సీడ్ ఉత్పత్తి జరుగుతోంది. హైదరాబాద్‌లో సీడ్ ప్రాసె స్ జరిగిన తర్వాత దేశంలోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, తమిళనాడు, కర్నాటకతోపాటు మెజార్టీ రాష్ట్రాలకు ఇక్కడి మూల విత్తనమే సరఫరా అవుతోంది. హైబ్రీడ్ సీడ్ మక్క సాగు చేస్తున్న రైతులు సాధారణ మక్కకంటే మంచి లాభాలను ఆర్జిస్తున్నారు. సాగుకు ముందే ఆయా కంపెనీల ఆర్గనైజర్లు రైతులతో అగ్రిమెంట్లు చేయించుకుంటారు. వారి మూల విత్తనం అందిస్తారు. పంట మొలకెత్తినప్పటి నుంచి చేతికి వచ్చే దాకా ఆర్గనైజర్ల పర్యవేక్షణ ఉంటుంది. దిగుబడి వచ్చిన తర్వాత చివరి గింజ దాకా ఆయా కంపెనీలే రైతుల కల్లాల వద్దకు వచ్చి కొనుగోలు చేసుకుంటాయి. సాధారణ మక్కసాగు చేస్తే ఎకరాకు 25-30 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోంది. ఈ మక్కల ధర మార్కెట్‌లో ఏ విధంగా ఉంటుందో చెప్పలేని పరిస్థితి. అదే హైబ్రీడ్ మక్క సాగు చేస్తే రైతు యాజమాన్యం మినహా పంటలపై ఎలాంటి తెగుళ్లు, రోగాలు వచ్చినా ఆయా కంపెనీలే చూసుకుంటాయి. ఒక ఎకరానికి కనీసంగా 35 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాల్‌కు రూ.2,500 చొప్పున ఆయా కంపెనీలు ధర చెల్లిస్తున్నాయి. అంటే ఒక ఎకరంలో కనీసం రూ.87 వేల ఆదాయం వస్తోంది. సాగు, ఇతరాత్ర ఖర్చులు కింద రూ. 30 వేల వరకు తీసేస్తే ఎకరానికి రూ.55-60 వేల వరకు మిగులుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో ఏటేటా హైబ్రీడ్ మక్క సాగు పెరుగుతున్నది.

# ఉద్యానవన పంటలు..అప్పుల కుప్పలు



కేవీబీపురం: సత్యవేడు నియోజకవర్గంలో రైతులు ఉద్యానవన పంటలపై మక్కువ పెంచు కోవడంతో మామిడి, నిమ్మ పంటలపై దృష్టి సారిస్తున్నారు. అంతర పంటలుగా పుచ్చ, మినుములు, నూగులు వంటి పంటలను వేసి ఆర్థిక ప్రగతికి రైతులు సిద్ధపడుతున్నారు. అయితే ఉద్యానవన పంటలపై ప్రత్యేక దృష్టి సారించేందుకు అధికారులు ఉపాధిహామీ పథకం ద్వారా ప్రోత్సాహం ఇచ్చేందుకు సన్నద్ధమైంది. ఇందులో భాగంగానే అర్హులైన రైతలకు ఉపాధి అధికారులే మొక్కలు పంపిణీ చేస్తూ వాటిని నాటిన మొదలు మూడు సంవత్సరాల వరకు వాటి ఎదుగుదల, రక్షణకు ఖర్చులను బిల్లుల రూపంలో చెల్లించేందుకు ప్రభుత్వం కృషి చేసింది. నియోజకవర్గంలో 280 మంది రైతులు ఉ పాధిహామీ పథకం ద్వారా ఉద్యానవన పంటలు సాగు చేస్తున్నారు. మొదటి విడత పారితోషిక నిధులు(మెటీరియల్ బిల్లులు) గత రెండేళు ్లగా బాధితులకు చెల్లించడం లేదు. దీంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా ఉద్యానవన పంటలు సాగు చేసిన రైతులకు గత రెండేళ్లుగా బిల్లులు పడక పోవడం వాస్తవమే. అయితే ఇప్పటి వరకు లబ్ధిదారులకు చెల్లించాల్సిన బిల్లులు ఒక్కసారిగా వారి ఖాతాల్లో జమ అవుతాయి. నారాయణవనం మండలంలో 29 మంది రైతులు మామిడి, మల్లెపూల పెంపకానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే వీరికి ఇప్పటి వరకు మెటీరియల్ బిల్లులు రూ.1,52,931లు రావాల్సి ఉంది.లి బీఎన్‌కండ్రిగలో 17 మంది రైతులు మామిడి, నిమ్మ సాగు చేస్తుండగా వీరు ఉపాధిహామీ పథకం ద్వారా మొదటి ఏడాది బిల్లులు పొందారు. అయితే మరుసటి సంవత్సరం నుంచి ఎలాంటి బిల్లులు అందలేదు. కూలీలకు సుమారు రూ.రెండు లక్షల వరకు అందాల్చి ఉంది. కేవీబీపురం మండలంలో రంగయ్యగుంట, గుంటిపేడు, పీవీకండ్రిగ, ఆదవరం తదితర గ్రామాల్లో సుమారు 185 మంది రైతులు మామిడి, నిమ్మ, మల్లె మొక్కలతో పాటు పలు పండ్ల మొక్కలను నాటి ఉపాధిహామీ పథకం ద్వారా మొదటి ఏడాది మెటీరియల్ బిల్లులు చెల్లించిన అధికారులు రెండు, మూడు ఏడాదులకు సంబంధించిన బిల్లులు చెల్లించక పోవడంతో సుమారు రూ 27 లక్షల వరకు రావాల్సి ఉంది.

# పన్ను వసూళ్లలో మీనమేషాలు!




నెల్లూరు :నిర్మించిన ఇళ్లకు కచ్చితమైన కొలతలతో పన్నులు విధించి ఆదాయం పెంచాల్సిన రెవెన్యూ శాఖ ప్రేక్షకపాత్ర పోషిస్తున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇళ్లు, దుకాణాల నిర్మాణాల సమయంలో లబ్ధిదారులు పొందే ప్లాన్‌కు, నిర్మాణాలకు పొంతన లేకపోవడంతో పురపాలక సంఘాల ఆదాయానికి గండి పడుతోంది. జిల్లాలో నగరం, పట్టణాల్లో ప్రస్తుతం పన్ను విధిస్తున్న అసెస్‌మెంట్లు 1,99,836 ఉన్నాయి. నగర, పురపాలక సంఘాల్లో రూ.158.51 కోట్లు పన్ను వసూలు లక్ష్యం కాగా.. రూ.73.79 కోట్లు మాత్రమే వసూలు చేశారు. మరో 19 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉంది. జిల్లాలోని నెల్లూరు నగరపా లక సంస్థ, కందుకూరు, ఆత్మకూరు, కావలి, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు పురపాలక సంఘాల పరిధిలో పన్నులను సక్రమంగా వసూలు చేయకపోవడంతో ప్రభుత్వం భారీగా ఆదాయం కోల్పోతోంది. రెవెన్యూ సిబ్బంది కొందరు కాసులకు కక్కుర్తిపడి కొన్ని వాణిజ్య భవనాలను కూడా గృహాలుగా చూపుతున్నారు. తర్వాత వచ్చిన సిబ్బంది ఆ డబ్బులు రాబట్టుకోవడానికి వాస్తవిక పన్నులు వేసినా ప్రజాప్రతినిధులు అడ్డుపడుతున్న పరిస్థితి. పలువురు ప్రముఖులు, విద్యాసంస్థల నిర్వాహకులు ఈ జాబితాల్లో ఉండటం గమనార్హం. ప్లాన్‌లో చూపించిన విధంగా ఇంటి నిర్మాణం జరుగుతోందా, లేదా అని ప్రారంభించిన తర్వాత పరిశీలించాల్సిన బాధ్యత పట్టణ ప్రణాళిక అధికారులది. ఇలా పరిశీలించిన వాటిలో ఎక్కువ భాగం ప్లాన్‌లో చూపించిన విధంగా కాకుండా ఇష్టారీతిన నిర్మాణాలను చేయడంతో ప్రణాళిక అధికారులు 1965 మున్సిపాలిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. కానీ అందుకు పట్టణ ప్రణాళిక అధికారులు సాహసం చేయడం లేదు. ప్రధానంగా ఆస్తి పన్ను నిర్ధారించనవి ఖాళీ స్థలాలే అధికంగా ఉన్నాయి. దానికి ప్రధాన కారణం స్థల యజమానులు ఎవరనే విషయం అధికారులకు తెలియకపోవడమే. ప్రధానంగా మున్సిపల్ అధికారుల వద్ద తీసుకున్న ప్లాన్ ఒకటైతే.. వారు నిర్మించిన ప్లానులు మరో విధంగా ఉన్నాయి.

# చెరువు నీరు.. పక్కదారి?

కావలి: చెరువులపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో ఈనీరు పక్కదారి పడుతుంది. కొందరు స్వార్థంగా వీటికి గండ్లు పెడుతున్నారు. చేపల పెంపకందారులు అనధికారికంగా నీరు వదిలేస్తున్నారు. దీంతో సాగుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందుకు నిదర్శనమే కావలి పట్టణంలోని పెద్ద చెరువు. దీన్ని కలుజు తెగ్గొట్టి వదిలేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. తమ దృష్టికి సమాచారం వచ్చిందని చెబుతున్నారే కానీ చర్యలకు పూనుకోవడం లేదు. ఇలాగే జిల్లాలోని పలు ప్రాంతాల్లో చేసున్నారు. చెరువుల్లో చేపల వేలం అధికారికంగా సాగితే నిధులు సమకూరుతాయి. ఇందుకు అధికారుల సమక్షంలో వేలం జరగాల్సి ఉ ంది. ఎంపికైన గుత్తేదారులు చేప పిల్లలు వదులుకునేందుకు అర్హత సాధిస్తారు. అలాంటి పద్ధతి చాలా చోట్ల అమలు కావడం లేదు. దీంతో ఖజానాకు కాసులు చేరకపోగా, మరో వైపు చెరువుల మరమ్మతుల కోసం ఆయకట్టు రైతులు వెంపర్లాడాల్సి వస్తోంది. గతంలో మాదిరి నీరు-చెట్టు పథకం నిధులు అందుబాటులో లేవు. ఈక్రమంలో మరమ్మతుల కోసం సుదీర్ఘ నిరీక్షణ తప్పడం లేదు. గ్రామాల్లో తమకు ఎదురు లేకుండా ఉండేందుకు చేపల వేలం ద్వారా వచ్చే సొమ్ముతో మరమ్మతులు చేపడతామని చెబుతున్నారు. తీరా చూస్తే, అలా వచ్చే సొమ్ము ఖర్చు చేస్తున్న దాఖలాలు లేవు.



# సురక్షితమైన పోలింగ్ కోసం గట్టి భద్రత

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం**

జవహర్ నగర్, నవంబర్ 29(తీన్మార్ న్యూస్): ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన భద్రత తో ఎన్నికల నిర్వహిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం చెప్పారు. బుధవారం జవహర్ నగర్ లోని పలు పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలిసి సీఐ సీతారాం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ సీతారాం మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని సెంట్రల్ టీం మరియు స్థానిక పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. జవహర్ నగర్ లో 38 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అందులో 13 ప్రాంతాలు సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి వాటికి తగిన బందోబస్తు ఏర్పాటు చేశామని సిఐ సీతారాం చెప్పారు.



ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, లక్ష్మణ్, వేణుమాధవ్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మనోజ్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**- సహృదయ అనాథ, వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ**

భువనగిరిజిల్లాప్రతినిధి, నవంబర్ 29(తీన్మార్ న్యూస్):జిల్లాలో వుదయం తెలుగు దిన పత్రిక యాదాద్రి భువనగిరి జిల్లా స్టాప్ రిపోర్టర్ సుదగాని నవీన్ గౌడ్-శైలజల కుమారుడు మనోజ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి లోనిశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాయగిరిలోని సహృదయ అనాథ, వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కుటుంబ సభ్యులు కళ్లెం వెంకటేష్ గౌడ్, పావని, రవి కుమార్ మరియు నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతల



భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 29(తీన్మార్ న్యూస్): భువనగిరి మండలం అనంతరం గ్రామానికి చెందిన ఎంపిటిసి సామల వెంకటేష్ మేనకోడలుఅయినాఅమృత సాయి కుమార్‌వివాహం బుదవారం ఎకె ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ శుభకార్యానికి తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు పిఏసీయస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, శ్రీశైలం, డోసపటి హరీష్, నాగారం నరేష్, కటకురి నరేష్, దేవరాజు ఆనంద్ రాజు, తదితరులు ఉన్నారు.

# పోలింగ్ రోజు వేతనాలు చెల్లించాలి

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 29(తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని కార్మిక శాఖ ద్వారా జారీ కాబడిన జీ.ఓ.ఆర్.టీ. నెం.594, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారము యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గల అన్ని కర్మాగారములు, దుకాణములు, వాణిజ్య సంస్థలలో పనిచేయు కార్మికులకు పోలింగ్ రోజు 30వ తేదీ నాడు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని నల్గొండ ఉపకార్మిక కమీషనర్ ఎం.రాజేంద్రప్రసాద్ తెలిపారు. అందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.



# వృద్ధులకు, దివ్యాంగులకు కేంద్రాల వద్ద మెరుగైన సేవలు

**- పోలింగ్ కేంద్రాల వద్ద వాలంటరీస్ తప్పక ఉండాలి**

**- గుర్తించిన కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన**

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29(తీన్మార్ న్యూస్): జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గం లోని దివ్యాంగులకు, వయో వృద్ధులకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో చక్రాల కుర్చీలు, ఉచిత రవాణా ఆటో సౌకర్యం కల్పించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులకు మెరుగైన సేవాలందలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు బుధవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ స్టేషన్లలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు ఏర్పాటు చేసిన వాలంటీర్లను, ఉచిత రవాణా ఆటోలు, చక్రాల కూర్చీ లను డిడ్బువో జ్యోతి పద్మ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలలో అంధుల కోసం బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.



సాక్ష్యం ఈసీఐ యాప్ ద్వారా దివ్యాంగులు ఎలక్షన్ కమిషన్ అందించే సేవలు అలాగే పోలింగ్ కేంద్రాల్లో దివ్యంగుల కోసం ఏర్పాటు చేసిన సేవలు పొందవచ్చు అన్నారు. దివ్యాంగులు, వయో వృద్ధులకు పోలింగ్ రోజున ఇబ్బందులు కలగకుండా 728 లొకేషన్స్లో 728 మంది పిడబ్ల్యుడి వాలంటీర్స్ 728 ఆటో లను 708 వీల్ చైర్స్ తో పాటు ఉచిత రవాణా ఆటోలను అందుబాటులో ఉంచామని అలాగే సర్వీస్ అందించేందుకు వాలంటిరీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కిరణ్మయి, వినోద్ కుమార్, బి ఎల్ వోలు, వాలంటీర్లు ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 76 ఎకరాల భూమి కొట్టేసేందుకు పావులు?



తొండంగి: ఆ భూమిని కొన్నేళ్లుగా ఎస్సీ రైతులు సాగుచేసుకుం టున్నారు. ఇటీవల అది జిరాయితీ భూమి అని అధికారులు చెప్పడంతో వారంతా ఆందోళనకుగురై ఆర్డీవోను కలిసి విన్నవించారు. అధికార పార్టీ నాయకులే కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళితే.. మండలంలోని కోదాడ, కొమ్మనాపల్లి గ్రామాల్లో ఉప్పు చెరువును ఆనుకుని 76 ఎకరాల నీటి పడక భూమి ఉంది. ఇది ఎవరిదనే విషయమై కొద్దిరోజులుగా అధికారులు, స్థానికుల మధ్య వాగ్వాదం నడుస్తోంది. ఈ భూమిని మూడు తరాలుగా కోదాడ పంచాయతీకి చెందిన కోదాడ కాలనీ, పాతకోదాడ, కొత్త కోదాడలకు చెందిన ఎస్సీ వర్గాలవారు సాగు చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. అధికారులు మాత్రం ఇది జిరాయితీ భూమి అంటూ తేల్చి చెప్పడం వివాదాస్పదమైంది. ఈ భూమిపై తమకు డి-పట్టాలు మంజూరు చేయాలని మూడు గ్రామాలవారు ఇటీవల పెద్దాపురం ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ నెల 2న ఆ భూమిలో గట్లు వేసుకుని సాగు చేసేం దుకు ప్రయత్నిస్తుండగా తొండంగి ఎస్సై రవికుమార్ ఇది జిరాయితీ భూమి అని, రికార్డులు ఉన్నాయని చెప్పడం అనుమానాలకు తావిస్తోందని సంబంధిత రైతులు చెబుతున్నారు. అధికార పార్టీ నాయకులు తప్పుడు రికార్డులు సృష్టించి కాజేసేందుకు కుట్రలు పన్నుతున్నారని సాగుదారులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి హక్కుదారుడు ఇక్కడకు వచ్చి రికార్డులు చూపిస్తే తామే వదిలేస్తామని వారంతా ఎస్సైకు స్పష్టం చేశారు. వారం రోజులుగా స్థానికుల్లో కొందరు భూమి వద్దే టెంటు వేసి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు.పలువురు ఇక్కడ ఆందోళన కొనసాగించారు. ఈ భూమి విషయమై తహసీల్దారు సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా అది జిరాయితీ భూమి అని తెలిపారు.

# ఉపాధిహామీ లక్ష్యాన్ని చేరుకోవాలి

## నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి

నిర్మల్ : జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంతో పాటు మహిళా సంఘాలకు ప్రభుత్వం అందించే బ్యాంకు లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు నిర్దేశించిన లక్ష్యాన్ని మార్చి 31లోగా పూర్తి చేయాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. డీఆర్డీవో కార్యాలయంలో బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు, ఉపాధిహామీ, జాబ్‌కార్డు కలిగిన వారికి ఆధార్‌లింక్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి 31 లోగా ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోరుణపరిమితి లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ గోవింద్‌రావు, సిబ్బంది ఉన్నారు. లక్‌పతి దీదీ ఆప్‌లో వంద శాతం నమోదు లక్ష్యాన్ని ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే విజయలక్ష్మి అన్నారు. నిర్మల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి, తీసుకున్న రుణాలు, జీవనోపాధి వివరాలను ఆయా సంఘాల వారీగా ఆప్‌లో నమోదు చేయాలని సూచించారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి చేపట్టే పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో డీపీఎంలు జ్ఞాను, రాజేశ్వర్, సాయిప్రసాద్, విజయలక్ష్మి, శోభారాణి, ఏపీఎంలు సిబ్బంది పాల్గొన్నారు. ఉపాధి హామీ ద్వారా వంద రోజులు పని పూర్తి చేసిన వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే ఉన్నతి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని



హన్మాన్‌తండాలో ఉన్నతి పథకం శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఉపాధిహామీలో వంద రోజులు పూర్తి చేసిన 18 నుంచి 45 ఏళ్లలోపు నిరుద్యోగులకు ఉన్నతి పథకం ద్వారా వాహనాలు, సెల్‌ఫోన్లు, ఫొటోగ్రఫీ, హౌస్‌వైరింగ్, కంప్యూటర్ హార్డ్‌వేర్, ప్లంబింగ్, ఎలక్ట్రిక్ మోటర్ వైడింగ్, కుట్టుమిషన్, క్యాస్టూమ్ జువెల్లరీ, బ్యూటీ పార్లర్, పేయింటింగ్, బ్యాగుల తయారీ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో రోజుకు రూ. 257 స్కాలర్‌షిప్‌తో పాటు భోజన వసతి కల్పించనున్నట్లు వివరించారు. నిరుద్యోగ యువతీయువకులు ఉన్నతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఇందులో సర్పంచ్ రాజేశ్ పవార్, ఎంపీడీవో సరోజ, డీపీఎం వెంకటసాయిప్రసాద్, ఏపీవో లక్ష్మారెడ్డి, సీసీ సునీత, కార్యదర్శి రాజేందర్, ఈజీఎంఎం సిబ్బంది శివకుమార్, సౌమ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

నిజామాబాద్, : ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా మరోసారి సత్తా చాటింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని సేకరించి టాప్‌లో నిలిచింది. 32 జిల్లాలతో పోలిస్తే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. కామారెడ్డి జిల్లాలోనూ గతంలో మాదిరిగానే జోరు గా కొనుగోళ్లు జరిగాయి. టాప్ 10 స్థానాల్లో కామారెడ్డికి చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఉభయ జిల్లాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియలో ముందంజలో నిలువడంతో ప్రభుత్వ యంత్రాంగం పనితీరుకు మరోసారి రాష్ట్ర స్థాయి లో గుర్తింపును తీసుకు వచ్చింది. వాస్తవానికి ధాన్యం సేకరణ ప్రక్రియ చాలా క్లిష్టమైన్నది. రైతుల నుంచి పంట దిగుబడులను సేకరించే క్రమంలో ఎదురయ్యే సవాళ్లు అనేకం. ఇందులో పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థలతో పాటు వ్యవసాయ, సహకార, రవాణా, రెవెన్యూ, పోలీస్ శాఖలు సైతం కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సమన్వయంతో పని చేస్తేనే ప్రక్రియ అన్నది ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రతి సీజన్‌లోనూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే అమ్ముకున్న ధాన్యం డబ్బులు నిర్ణీత వ్యవధిలోనే జమ అవుతుండడం విశేషం. కేసీఆర్ ఆదేశాలతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ యం త్రాంగాన్ని నిరంతరం సమన్వయం చేయడంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్ర శాంత్ రెడ్డి నిర్విరామ కృషి చేశారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టర్లను అప్రమత్తం చేయడం.. రైతులకు మేలు చేయడంలో మంత్రి చూపిన చొరవ అంతా ఇంతా కాదు. ఏటా సమన్వయ సమావేశాలతో ప్రభుత్వ యంత్రాంగానికి సలహాలు, సూచనలు అందిస్తూ వారికి అండగా నిలవడంతో ఆయా శాఖల అధికారులు సైతం ధైర్యంగా ముందుకు పోయారు. రాష్ట్ర స్థాయిలో సాంకేతిక సమస్యలు ఎదురైనా%ొా% మంత్రి ముందుండి వాటిని పరిష్కరించడం ద్వారా సమస్య అన్నదే ఈసారి కనిపించలేదు. రాష్ట్రంలో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 5 లక్షల 85వేల 661 మెట్రిక్



టన్నుల ధాన్యాన్ని సేకరించడంతో నంబర్ వన్‌గా నిలిచింది. మొత్తం 33 మండలాల పరిధిలో 530 గ్రామ పంచాయతీలున్నాయి. ఇందులో 467 చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 65 ఐకేపీ, 5 మెప్మా, 11 వ్యవసాయ మార్కెట్లు, 386 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కేంద్రాలను తెరిచారు. వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లే కొనడం వెంటనే రైస్ మిల్లులకు తరలించడం, రైతుల ఖాతాల్లో మద్దతు ధరను జమ చేయడం కోసం పకడ్బందీగా వ్యవహరించారు.

2022 వానకాలం సమయానికి నిజామాబాద్ జిల్లాలో పౌరసరఫరాల సంస్థ మేనేజర్ లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు పోస్టుల్లోనూ సమన్వయంతో చక్కదిద్దడంలో డీఎస్‌వో చంద్రప్రకాశ్ సఫలం అయ్యారు.

ధాన్యం రవాణా విషయంలో గతంలో తలెత్తిన లోపాలను ఎక్కడికక్కడ సరిదిద్దడం ద్వారా ఇబ్బందులు తలెత్తలేదు. 79వేల 77 మంది రైతుల నుంచి 5లక్షల 85వేల 661 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా రూ. 1204.36 కోట్లు చెల్లింపులు జరిపారు. నిజామాబాద్ జిల్లాలో 1.73 కోట్ల గన్నీ సంచులను ఈసారి వినియోగించారు. కొరత తలెత్తినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం అధిగమించింది.

# నిరాటంకంగా ధాన్యం సేకరణ..



కరీంనగర్, : వానకాలం ధాన్యం కొనగోళ్లు పూర్తయ్యాయి. ఈసారి ప్రైవేట్ వ్యాపారులు పోటీ పడడంతో ప్రభుత్వ కొనుగోళ్లు కాస్త తగ్గాయి. ధాన్యం కొన్న వెంటనే రైతులకు దాదాపు చెల్లింపులు జరిపారు. గతేడాది అక్టోబర్‌లో ప్రారంభమైన కొనుగోళ్లు ఈనెల 20 వరకు కొనసాగాయి. కరీంనగర్ జిల్లాలో వానకాలం సీజన్‌లో 2,78, 552.120 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఇచ్చిన హామీ మేరకు జిల్లా అధికారులు అదే విధంగా కేంద్రాలను నిర్వహించారు. ఆలస్యంగా కోతకు వచ్చిన కొన్ని ప్రాంతాల రైతులకు వెసులుబాటుగా అక్కడి కేంద్రాలను చివరి వరకు కొనసాగించారు. ఈ నెల 20 వరకు చివరి గింజ వరకు కొన్న తర్వాత కేంద్రాలను పూర్తి స్థాయిలో మూసివేశారు. 341 కేంద్రాలు తెరవాలని అధికారులు ప్రతిపాదించగా అవసరమైన చోట కేంద్రాలను తెరిచి కొనుగోళ్లు జరిపా రు. ఇందులో భాగంగా ఐకేపీ నుంచి 52 కేం ద్రాలను తెరిచి 8,059 మంది రైతుల నుంచి 38,985.160 మెట్రిక్ టన్నులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిర్వహించిన 222 కేంద్రాల ద్వారా 41,100 మంది రైతుల నుంచి 2,04,704.680 మెట్రిక్ టన్నులు, డీసీఎమ్మెస్ నిర్వహించిన 47 కేంద్రాల ద్వారా 6,279 మంది రైతుల నుంచి 33,668.960 మెట్రిక్ టన్నులు, హాకా కేంద్రం నిర్వహించిన ఒక కేంద్రం ద్వారా 326 మంది రైతుల నుంచి 1,193.320 మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తంగా 55,764 మంది రైతుల నుంచి 2,78,552.120 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. అలాగే, జగిత్యాల జిల్లా నుంచి 9,960.400, సిరిసిల్ల జిల్లా నుంచి 8,423.280 మెట్రిక్ టన్నుల ధాన్యం తీసుకుని జిల్లాలోని మిల్లర్లకు మొత్తం 2,96,935 లక్షల మెట్రిక్ టన్నులు సీఎంఆర్ కోసం అప్పగించారు. ధాన్యం కొనుగోళు జరిపిన క్రమంలోనే రైతుల ఖా తాల్లో ఎప్పటికప్పుడు అధికారులు నగదు జమచేస్తూ వచ్చారు. జిల్లాలో 2,78,552.120 మెట్రి క్ టన్నుల ధాన్యానికి రూ.573 కోట్ల 81 లక్షల 73 వేల 672 చెల్లించాల్సి ఉ ంది. ఇందులో ఇప్పటి వరకు 2,78,252.427 మెట్రిక్ టన్నుల వరకు రూ.573.20 కోట్లు చెల్లించారు. ఇంకా కేవలం 299.693 మెట్రిక్ టన్నులకు సంబంధించిన రూ.61,73,670 మాత్రమే చెల్లించాల్సి ఉంది. మిగిలిన నగదు కూడా రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో జమచేయనున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తానికి వానకాలం సీజన్‌లో అధికారులు ధాన్యం కొనుగోళ్లను విజయవంతగా ము గించారు. ఎప్పటికప్పుడు తమ ఖాతాల్లో నగదు జమచేసిన నేపథ్యంలో రైతులు కూడా సంతోషంగా ఉన్నారు.

# వేగంగా నర్సరీల ఏర్పాటు పనులు



మోర్తాడ్, :ఆకుపచ్చని తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం హరితహారం. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావడంతో సత్ఫలితాలను సాధిస్తున్నాం. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో నర్సరీని ఏర్పాటు చేయడం, అందులో ప్రజల అవసరాలకు అనుగుణంగా మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా జిల్లాలో 530 నర్సరీల ఏర్పాటుకు ముమ్మర పనులు కొనసాగుతున్నాయి. ఎనిమిదో విడుత హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 77.62లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంతో నర్సరీల ఏర్పాటు పనులు వేగంగా నిర్వహిస్తున్నారు. నర్సరీల్లో మొక్కల పెంపకం కోసం అటవీప్రాంతాల నుంచి నాణ్యమైన మట్టిని తెప్పించి దానిని ఆరబెడతారు. ఆరిన తర్వాత మట్టిని జాలిపట్టి, దానికి సేంద్రియ ఎరువులను కలిపి మొక్కలు పెంచే ప్లాస్టిక్ బ్యాగుల్లో నింపుతారు. ఈ పనులు పూర్తయ్యాక బ్యాగుల్లో ప్రభుత్వం సరాఫరా చేసే వివిధ రకాల మొక్కలను పెంచుతారు. ముఖ్యంగా పూలు, పండ్ల మొక్కలు, ఔషధగుణాలు ఉన్న మొక్కలను పెంచుతారు. అంతకు ముందే గ్రామంలో ఎలాంటి మొక్కలు కావాలో సర్వే నిర్వహించి గ్రామ ప్రజలకు కావాలనుకుంటున్న మొక్కలను పెంచేవారు. ఇప్పుడు కూడా ప్రజలు ఇండ్లలో పెంచుకునే మొక్కలకే ప్రాధాన్యతను ఇవ్వనున్నారు. గ్రామాల్లో ఏర్పాటవుతున్న నర్సరీల్లో ఆగ్రామానికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కల పెంపకాన్ని చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మోర్తాడ్ మండలానికి ఎనిమిదో విడుత హరితహారం కార్యక్రమంలో భాగంగా 1.20లక్షల మొక్కలు నాటించాలనేది లక్ష్యం. ఈ మేరకు గ్రామానికి 12వేల మొక్కలు పెంచాలని నిర్ణయించాం. నర్సరీల ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మట్టిని సేకరించడం, బ్యాగుల్లో నింపడం, బ్యాగులను పేర్చడంలాంటి పనులు పూర్తవుతున్నాయి. అన్ని నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు పూర్తికాగానే విత్తనాలు తెప్పించి నాటిస్తాం. ఈసారి కూడా లక్ష్యం మేరకు మొక్కలు నాటించేలా చూస్తాం.

# విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

మాక్లూర్, : విద్యుత్‌ను ప్రజలు అధికంగా వినియోగించడంతోనే బిల్లులు అధికంగా వస్తున్నాయని, పొదుపుగా వాడుకోవాలని ఎంపీపీ ప్రభాకర్ సూచించారు. మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ట్రాన్స్‌కో ఏఈలు గోపాల్, శ్రీనివాస్ సభలో మాట్లాడుతుండగా మదన్‌పల్లి సర్పంచ్ శంకర్‌గౌడ్, శేఖర్, వెంకటేశ్వర్‌రావు అడ్డుకున్నారు. ఇండ్ల వినియోగదారులకు అదనపు విద్యుత్ బిల్లులు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఏసీడీ పేరుతో అధిక బిల్లులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యుత్ అధికంగా వినియోగించడంతోనే బిల్లులు వస్తున్నాయని, పొదుపుగా వాడాలని సూచించారు. తహసీల్దార్ శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో రేషన్ సరుకుల పంపిణీ సజావుగా సాగుతోందన్నారు. వేలి ముద్రలు రాకపోవడంతో బియ్యం ఇవ్వడంలేదని ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రావు ప్రశ్నించారు. బయోమెట్రిక్‌తో ఇబ్బందులు ఇస్తున్నాయని తహసీల్దార్ తెలిపారు. 112 రోజులు కంటి వెలుగు ప్రోగ్రాం కొనసాగుతుందని సీహెచ్‌వో ఆనంద్ తెలిపారు.

# ఏసీడీ బిల్లును వెంటనే రద్దు చేయాలి

వెల్గటూర్, : కరెంట్ బిల్లు మీద అదనపు చార్జీల పేరుతో తీసుకవచ్చిన ఏసీడీ బిల్లును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కాం గ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఏసీడీ బిల్లు జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వెల్గటూర్ పెద్ద వాగు బ్రిడ్జి వద్ద రాష్ట్ర రహదారిపై రస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా అ డ్లూరి మాట్లాడుతూ ఏసీడీ జీవో సామాన్య ప్రజల నడ్డి విరిచేలా ఉం దని, ఒక్కొక్కరికి వందలో వచ్చే కరెంట్ బిల్లు వేలల్లో రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు నాయు డు కరెంట్ బిల్లులు పెంచడంతో ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పారని, ప్ర స్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ అదే విధంగా ప్రవర్తిస్తున్నారని రానున్న రో జుల్లో ప్రజల దెబ్బకు కేసీఆర్ గద్దె దిగడం ఖాయమని జ్యోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో కుడి చేత్తో ఇస్తూ, విద్యు త్, ఎక్సైజ్, రెవెన్యూ, ఆర్టీసీ చార్జీలు పెంచి ఎడమ చేత్తో లాక్కొంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వినియోగదారులు కేవలం కరెంట్ బిల్లు మాత్ర మే చెల్లించాలని, ఏసీడీ బిల్లులు చెల్లించవద్దని కోరారు. ఏసీడీ జీవోను వెంటనే రద్దు చేయకుంటే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రతీ సబ్ స్టేషన్ ను ముట్టడించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా అ డ్లూరి మాట్లాడుతూ ఏసీడీ జీవో సామాన్య ప్రజల



నడ్డి విరిచేలా ఉం దని, ఒక్కొక్కరికి వందలో వచ్చే కరెంట్ బిల్లు వేలల్లో రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు నాయు డు కరెంట్ బిల్లులు పెంచడంతో ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పారనిఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, వివి ధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు శైలేంధ ర్‌రెడ్డి, దినేష్, రాములు గౌ డ్, సుభాష్, సర్పంచ్ మేరుగు మురళి, ఎంపీటీసీలు రంగు తిరుపతి, మం జుల, సందీప్‌రెడ్డి, పూదరి రమేష్, గాజుల విజయ్, శ్రీకాంత్‌రావు, వెం కటేష్, తిరుపతి, శశి, వెంకటస్వామి పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత రైతులకు వరం.. ఆయిల్‌పామ్



చిగురుమామిడి, : సాగు నీరులేక ఇబ్బందులు పడు తున్న మెట్ట ప్రాంత రైతులకు ఆయిల్‌పామ్ సాగు వర ప్రసాదం లాంటిది. ఈ తోటల సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పావ్ సాగును ప్రోత్సహిస్తోంది. రైతులకు పలు సబ్సిడీ లు అందజేస్తోంది. చిగురుమామిడి శివారులో లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కం పెనీ వారు ఆయిల్‌పామ్ మొక్కల నర్సరీని ఏర్పాటు చేశారు. జగిత్యాల, కరీం నగర్ జిల్లాలకు ఇక్కడి నుంచే మొక్కలను సరాఫర చేయనున్నారు. షేడ్‌నెట్‌లో మొక్కలు పెంచుతారు. ఆరు నుంచి ఎనిమిది నెలల వరకు పెంచిన మొక్కల ను రైతులకు అందజేస్తారు. ఆయిల్‌పామ్ సాగుపై హార్టికల్చర్ అధికారులు రైతు లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేసేందుకు ముందుకు వస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభు త్వం సబ్సిడీతో రుణాలు ఇస్తోంది. ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం, బీసీ రైతులకు 90 శాతం, ఓసీలకు 80 శాతం సబ్సిడీ ఇస్తారు. ఆయిల్‌పామ్ మొక్క ధర 193 రూపాయాలు. రైతు చెల్లించాల్సింది 20 రూపాయాలు మాత్రమే. మిగితా మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాలకు దిగుబడి చేతికందుతుంది. ఎకరాం భుమిలో 57 మొక్కలను నాటాలి. ఎకరం వరి పొలానికి పెట్టే నీటితో రెండు ఎకరాల ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయవచ్చు. ఎకరం భుమిలో 10 నుంచి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్ లో టన్ను ధర 13 వేల రూపాయలు ఉంది. మిగితా పంటల్లా కోతులతో, ఇతర జంతువులతో ఎలాంటి ఇబ్బందులు ఉండదు. ఆయిల్ పామ్ విత్తనాలు థాయిలాండ్, ఇండోనేషియా లాంటి ధ్దేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు.

## క్షయ నిర్మూలనే లక్ష్యంగా..

కామారెడ్డి వైద్యవిభాగం: జిల్లాలో 2025 వరకు క్షయ వ్యాధిని నిర్మూలించాలనే ఉద్దేశంతో వైద్యశాఖ ఆధ్వర్యంలో అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ వారంలో ప్రత్యేక బృందాలు ఇంటింటి సర్వే చేపట్టనున్నాయి. ఇటీవల వారం రోజుల పాటు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే గుర్తించిన బాధితులకు ఔషధాలు అందజేస్తున్నారు. రోగుల ఖర్చుల నిమిత్తం నగదు ఇస్తున్నారు. క్షయ కంటికి కనిపించని ప్రాణాంతక వ్యాధి. ఆర్థిక సమస్యల కారణంగా వ్యాధి సోకినా పలువురు పోషకాహారం తీసుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థల సహకారంతో బాధితులకు ఆత్మీయ భరోసా కల్పించేందుకు కేంద్రం ముందుకొచ్చి ప్రధాన మంత్రి క్షయ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సహాయం కోసం ని–క్షయ మిత్ర యాప్‌ను ఏర్పాటు చేసింది.

సర్వేలో భాగంగా క్షయ వ్యాధి సోకిన వారికి చికిత్స కాలంలో నెలకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున అందజేస్తారు. జిల్లాలో ఇప్పటికే క్షయ వ్యాధి సోకిన 1,482 మందిని గుర్తించారు. బిచ్కుంద పరిధిలో 282, దోమకొండ 222, గాంధారి 180, కామారెడ్డి 293, పిట్లం 241, ఎల్లారెడ్డి పరిధిలో 264 మందిని ఉన్నట్లు తేలింది. వీరందరికి చికిత్స అందుతోంది. వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆరు క్లస్టర్లలో పది బృందాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే బృంద బాధ్యులకు వివరాలు ఎలా సేకరించాలో అవగాహన కల్పించారు. ఎడతెరిపి లేకుండా దగ్గు రావడం, బరువు కోల్పోవడం, తరచూ జ్వరం వస్తుండటం వంటి లక్షణాలు ఉన్నవారి వివరాలను నమోదు చేయాలని సూచించారు.

# ఆపదలో ఆర్థిక భరోసా సీఎంఆర్‌ఎఫ్




గంగాధర : అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందిన వారికి సీఎం కేసీఆర్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేస్తూ ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురికి రూ. 11లక్షల 57 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, బూరుగుపల్లిలోని నివాసంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులంతా సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. కాగా, సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలో అర్హులందరికీ దళితబంధు యూనిట్లు అందిస్తామ ని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పైరవీలకు తావులేదని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. చొప్పదండి మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళిత వాడల్లో విద్యుత్ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గానికి దళితబంధు పథకం కింద 500 యూనిట్లు మంజూరయ్యాయని, అధికారులు అర్హులను ఎంపిక చేసి యూనిట్లు అందజేస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో జనాభా ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం డబ్బులు ఇచ్చిన వారిపై, తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రయత్నిస్తామని చెప్పారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి ఐకేపీ, సింగిల్‌విండో కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య, సింగిల్‌విండో చైర్మన్‌వెల్మ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, తహసీల్దార్ రజిత, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకానికి 'వాషింగ్టన్ పోస్ట్'..!




న్యూయార్క్: అమెరికాలో ప్రధాన వార్తాపత్రిక అయిన వాషింగ్టన్ పోస్ట్ ను దాని యజమాని జెఫ్ బెజోస్ విక్రయించనున్నారంటూ అగ్రరాజ్యంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఫుట్‌బాల్ క్రీడను అమితంగా ఇష్టపడే ఆయన ఓ జట్టును కొనుగోలు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అందుకోసమే ఆయన వాషింగ్టన్ పోస్ట్ ను విక్రయించాలనుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'న్యూయార్క్ పోస్ట్' ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. వాషింగ్టన్ పోస్ట్ అధికార ప్రతినిధులతో పాటు స్వయంగా జెఫ్ బెజోస్ సైతం ఈ వార్తల్ని ఖండించినట్లు 'సీఎన్ఎన్' తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించే ఆలోచన లేదని బెజోస్ స్పష్టం చేసినట్లు వెల్లడించింది. న్యూయార్క్ పోస్ట్ ప్రచురించిన కథనంలో ఏమాత్రం వాస్తవం లేదని వారు పేర్కొన్నట్లు తెలిపింది. ఇదే విషయాన్ని ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ సీనియర్ ఉద్యోగులతోనూ బెజోస్ స్పష్టం చేసినట్లు రాసుకొచ్చింది. అయితే, ఇటీవల ఆయన సీఎన్ఎన్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో.. 'వాషింగ్టన్ కమాండర్స్' అనే ఫుట్‌బాల్ జట్టును కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నామని మాత్రం పరోక్షంగా సంకేతాలిచ్చారు. 'వాషింగ్టన్ కమాండర్స్' జట్టు యాజమాన్యంలో చాలా నిర్వహణ లోపాలు ఉన్నట్లు వాషింగ్టన్ పోస్ట్ గతంలో పలు కథనాలను ప్రచురించింది. స్వయంగా జట్టు యజమాని డ్యాన్ స్నైడర్‌పైనా అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిపింది. ఇది జెఫ్ బెజోస్, స్నైడర్ మధ్య వ్యక్తిగత వివాదానికి దారితీసింది. వాషింగ్టన్ కమాండర్స్ జట్టును కొనాలనుకుంటున్న బెజోస్.. తమపై ఒత్తిడి పెంచి విక్రయించేలా చేసేందుకే ఇలా తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నారని స్నైడర్ ఆరోపించారు. ప్రపంచ స్పోర్ట్స్ లీగ్‌లలో వాషింగ్టన్ కమాండర్స్‌ను అత్యంత ప్రజాదరణ ఉన్న ఫ్రాంఛైజీగా క్రీడావర్గాలు చెబుతుంటాయి. ఈ జట్టు 1983, 1988, 1992లో సూపర్ బౌల్స్‌ను సొంతం చేసుకుంది.

# పేజీకో కరెన్సీ నోటు.. పుస్తకంలో రూ.74లక్షలు



ముంబయి: ఎంత క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా.. అక్రమ రవాణా కోసం స్మగ్లర్లు కొత్త దారులు వెతుకుతూ.. అధికారులకు చిక్కుతూనే ఉన్నారు. తాజాగా దేశానికి అక్రమంగా విదేశీ కరెన్సీ, బంగారం తీసుకొస్తున్న ఇద్దరు విదేశీయులను ముంబయి ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. రెండు వేర్వేరు ఘటనల్లో వీరిని అరెస్టు చేశారు. జనవరి 22 అర్ధరాత్రి తర్వాత ముంబయి ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఓ విమానంలోని ప్రయాణికులను అధికారులు తనిఖీ చేశారు. ఆ సమయంలో ఓ విదేశీ ప్రయాణికుడు అనుమానాస్పదంగా కన్పించడం తో అతడి లగేజీని పరిశీలించారు. ఈ తనిఖీల్లో రెండు పుస్తకాల్లో దాచిన డాలర్ల కట్టలు బయటపడ్డాయి. అధికారుల కళ్లుగప్పేందుకు పుస్తకాల పేజీల మధ్య నోట్లను అతికించాడు. ఈ పుస్తకాల్లో మొత్తం 90వేల డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.74లక్షలు)ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకు న్నారు. ఆ డబ్బుకు సంబంధించి ప్రయాణికుడి వద్ద ఎలాంటి పత్రాలు లేకపో వడంతో అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను అధికారులు బయటపెట్టగా.. ప్రస్తుతం ఇది సోషల్‌మీ డియాలో వైరల్‌గా మారింది. ఇదే ఎయిర్‌పోర్టులో మరో విదేశీ ప్రయాణికుడి నుంచి 2.5కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తి ఆ బంగారాన్ని పేస్ట్ రూపంలో దాచి తీసుకురాగా.. తనిఖీల్లో బయటపడింది. దీంతో అతడిని అరెస్టు చేశారు.

## నీటిపై తేలియాడే పోస్టాఫీసు గురించి ఎప్పుడైనా విన్నారా?




ప్రపంచంలో ఎన్నో వింతలు, విశేషాలు ఉంటాయి. వాటిని చూసినప్పుడు, వాటి గురించి విన్నప్పుడు ఆశ్చర్యపోతుంటాం. అలాంటి కోవకు చెందినదే ఈ తేలియాడే పోస్టాఫీసు ప్రపంచంలో ఒకే ఒక్కటి ఉంది. అది కూడా మన దేశంలోని శ్రీనగర్ లో ఉంది. నిత్యం పోస్ట్‌మ్యాన్ ఇక్కడ ఉత్తరాలు సేకరించి షికారాలపై తిరుగుతూ దాల్ సరస్సు లోనే నివాసం ఉంటున్న వారికి వాటిని అందజేస్తూ ఉంటాడు. ఆ పోస్టాఫీసు విశేషాలేంటో తెలుసుకుందామా..! ఈ పోస్టాఫీసు బ్రిటిష్ కాలంలోనే ప్రారంభమైంది. దీనికి దాదాపు 200 ఏళ్ల చరిత్ర ఉందని స్థానికులు చెబుతున్నారు. చివరి మహారాజు హరి సింగ్ పాలనలో కూడా ఇక్కడ నుంచి ఉత్తర ప్రత్యుత్తరాలు సాగాయి. 2011లో జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా పని చేసిన ఒమర్ అబ్దుల్లా ఈ తేలియాడే పోస్టాఫీసును మరిన్ని సౌకర్యాలతో పునః ప్రారంభించారు. ఈ పోస్టాఫీసు ప్రాంగణంలోనే అరుదైన స్టాంపుల మ్యూజియం ఏర్పాటు చేశారు. అందులో ఎన్నో రకాల తపాల బిళ్లలు ఉంటాయి. ఆ పక్కనే ఉన్న దుకాణంలో పోస్టుకార్డులు, స్టాంపులు, స్థానికంగా దొరికే వస్తువులు, గ్రీటింగ్ కార్డులు విక్రయిస్తారు. దీనికి సమీపంలోనే తేలియాడే మసీదు, మార్కెట్ కూడా ఉన్నాయి. కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో.. చుట్టూ సహజత్వం ఉట్టిపడే కొండల మధ్య ఉండే దాల్ సరస్సు అందాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సింది ఏముంటుంది. ఆ సరస్సులోనే ఈ తేలియాడే పోస్టాఫీసును ఏర్పాటు చేశారు. దీని నిర్మాణ శైలి చాలా వైవిధ్యంగా ఉంటుంది. తొలిసారి చూసిన వారు దీనిని పోస్టాఫీసు అని గుర్తుపట్టడం కష్టం. ఎందుకంటే అక్కడ ఎన్నో షికారాలు(పడవలు) తిరుగుతూ ఉంటాయి. ఈ పోస్టాఫీసు కూడా ఇంచుమించు వాటిలాగే ఉంటుంది. కాబట్టి పర్యాటకులు ఎవరైనా సరే దీనిని ప్రత్యేకంగా చూసి గుర్తు పట్టాల్సి ఉంటుంది. అక్కడ షికారాలు నడిపే వాళ్లు కూడా దీని విశేషాల గురించి కొత్తవారికి చెబుతుంటారు. భారతీయ పోస్టాఫీసుల ఎదుట ఉండే లోగోలానే 'ఫ్లోటింగ్ పోస్టాఫీస్– దాల్ లేక్' అనే అక్షరాలు దానిపై రాసి ఉంటాయి. స్థానికులు ఈ పోస్టాఫీసు సేవల ను నిత్యం వినియోగించుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఉన్న సమాచార యుగంలో ఈ పోస్టాఫీసు గురించి తెలుసుకున్న యాత్రికులు తప్పకుండా దీనిని సందర్శిస్తూ ఉంటారు. తమకు ఇష్టమైన వారికి ప్రేమతో ఓ లేఖ పంపి ఇక్కడి ప్రత్యేకతను తెలియజేస్తుంటారు. ఈ పోస్టాఫీసులో 'దాల్ లేక్' ప్రత్యేకతను చాటుతూ ముద్రితమైన స్టాంపులు(%ఝుఎజూం%) కూడా లభిస్తాయి. ఇంటర్నెట్ సదుపాయం కూడా ఉంటుంది. మొబైళ్లలో సిగ్నల్ సరిగా రాని సందర్భంలో పలువురు ఇక్కడకు వచ్చి ఆ సేవలను వినియోగిస్తుంటారు. అంతే కాదండోయ్.. అంతర్జాతీయ ఫోన్ కాల్స్ చేసుకునే సదుపాయం ఇక్కడి మరో ప్రత్యేకత. ఈ సారి ఎప్పుడైనా మీరు శ్రీనగర్‌ను సందర్శిస్తే.. ఇన్ని ప్రత్యేకతలున్న ఈ పోస్టాఫీసు నుంచి మీకు ప్రియమైన వారికి ఓ లేఖ పంపించడానికి ప్రయత్నించండి. ఆ అనుభూతిని జ్ఞాపకంగా మలుచుకోండి.

## అధికారులు పట్టించుకోరు..

# అక్రమార్కులకు పట్టింపులేదు!



కొల్లాపూర్:సాగునీటి కాలువలకు చెందిన రాళ్లు, మట్టి తరలింపు ఆగడం లేదు. కొందరు అనుమతులు లేకుండా రాజకీయ అండతో అక్రమంగా తరలించి, సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత నీటిపా రుదల, మైనింగ్‌శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో కల్వకుర్తి నుంచి కొల్లాపూర్, సోమశిల వరకు జాతీయ రహదారి నిర్మాణ పనుల నేపథ్యంలో జిల్లాలో క్రషర్ మిషన్ల ఏర్పాటు పెరిగింది. నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్ వరకు రహదారుల పక్కన వెలసిన వెంచర్లలో భూమి చదును కోసం మట్టి డిమాండు ఏర్పడింది. నిబంధనల మేరకు మట్టి, రాళ్లను తరలించాలి. వీటిని విస్మరించి కొందరు టిప్పర్లతో ఎంజీకేఎల్ఐ, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి చెందిన కాలువలకు చెందిన మట్టి, రాళ్లను తరలిస్తున్నారు. ఎల్లూరు నుంచి అంకిరావుపల్లి, కుడికిల్ల, సింగోటం, సాతాపూర్ నుంచి కోడేరు, పెద్దకొత్తపల్లి నుంచి నాగర్‌కర్నూల్ వైపు తవ్విన కాలువల నుంచి తరలింపు ఎక్కువగా జరుగుతోంది. దీంతో వాటి పక్కన రహదారులు కబ్జాకు గురవుతున్నాయి. కొన్ని చోట్ల మట్టి, రాళ్ల తీసుకెళ్లడంతో సమీప పొలాల వారు ఆక్రమించుకుని తమ భూముల్లో కలిపేసుకుంటున్నారు. ప్రధాన కాల్వల పక్కన రహదారుల నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేయడంతో అక్కడ నిల్వ చేసిన మట్టి, రాళ్లను ఎత్తుకెళ్తున్నారు. కాలువలకు చెందిన రాళ్లు, మట్టి తరలించొద్దు. ఫిర్యాదులు వస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. మా సిబ్బందిచే కాలువల పక్కన నిఘా పెడతాం. టిప్పర్ వాహనాలతో తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.


# ఆయుష్మాన్ భారత్ నమోదు అంతంతే!



కరీంనగర్ : పేద, మధ్య తరగతి ప్రజలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలను కార్పొరేట్ స్థాయిలో అందించడానికి రూపొందించిన ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన లేక జనం నమోదుపై దృష్టి పెట్టడం లేదు.. గతంలో ఆరోగ్యశ్రీ కార్డులు ఇచ్చినట్లుగానే ఆయుష్మాన్ భారత్‌ను ఆరోగ్యశ్రీకి అనుసం ధానించి కార్డులు కూడా ఇస్తున్నారు. దీనిపై ఉమ్మడి జిల్లాలో విస్తృత ప్రచారం లేక చాలమంది కార్డులు తీసుకోవడం లేదు. కాగా ఈ కార్యక్రమ గడువు మార్చి 31వ తేదీతో ముగియనుండటంతో ఇప్పటికైనా నమోదు చేసుకుని కార్డులు పొందాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద కార్డులిచ్చే కార్యక్రమం ప్రారంభమైంది. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం షానగర్‌లో ఆయుష్మాన్ భారత్‌ను ఆరోగ్యశ్రీకి అనుసంధానం చేసి కొత్త కార్డులు ఇచ్చే ప్రక్రియ గత సంవత్సరం నవంబరు నెలలో ప్రారంభించారు. ఆ గ్రామంతోపాటు మండలంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి 90 శాతం పూర్తి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి జిల్లా అంతా విస్తరించారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం కొనసాగుతోంది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద 940 రకాల వ్యాధులకు రూ.2 లక్షల వరకు ఉచిత వైద్యం పొందే అవకాశం ఉండేది. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ అనుసంధానం ద్వారా రూ.5 లక్షల వరకు 1886 రకాల వ్యాధులకు సంబంధించి కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందవచ్చు. ఆహారభద్రత కార్డు ద్వారా ఆయుష్మాన్ భారత్–ఆరోగ్యశ్రీ కార్డులను కుటుంబ సభ్యులందరు పొందితే దేశంలో ఎక్కడైనా ఈ వైద్యం పొందొచ్చు. ఉమ్మడి జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అలాంటి వారందరూ వారి రాష్ట్రాల్లోని ఆహారభద్రత కార్డు ద్వారా ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేసుకొని కార్డు పొందితే స్థానికంగానూ ఉచిత వైద్యం పొందే వీలుంది. ప్రధానంగా మోకాలి చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండెమార్పిడి, కాలేయ వ్యాధులకూ ఈ కార్డు ద్వారా చికిత్స చేయించుకోవచ్చు. ఉమ్మడి జిల్లాలో రెండు పోస్టులకు ఇన్‌ఛార్జులు : ఆయుష్మాన్ భారత్– ఆరోగ్యశ్రీ విభాగానికి ఉమ్మడి జిల్లా సమన్వయకర్తగా ఖమ్మం జిల్లాలో పని చేసే డాక్టర్ గోపికి అదనపు బాధ్యతలు ఇచ్చారు.

## కాల్పుల మోతతో దద్దరిల్లిన అమెరికా..


# 3 రోజుల్లో 20 మందికి పైగా మృతి



వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా లో తుపాకీ సంస్కృతి పేట్రేగిపోతోం ది. కాల్పుల గర్జనకు అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. విచ్చలవిడిగా పెరిగిన తుపాకుల వినియోగంతో కాలు బయటపెట్టాలంటేనే భయపడే పరిస్థితి నానాటికీ పెరుగుతోంది. తాజాగా గంటల వ్యవధిలో నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో దుండగులు జరిపిన కాల్పుల్లో 20 మందికి పైగా బలయ్యారు. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలెస్ కౌంటీ ప్రాంతంలో గల మాంటెరీ పార్క్‌లో గత శనివారం రాత్రి చైనీయులు లూనార్ నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటుండగా ఓ వ్యక్తి విచక్షణారహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య 11కు చేరగా.. దుండగుడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జరిగిన 48 గంటల్లోనే ఉత్తర కాలిఫోర్నియాలోని హాఫ్‌మూన్ బే ప్రాంతంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. హాఫ్‌మూన్ బేలోని వ్యవసాయ క్షేత్రాల్లో రెండు చోట్ల దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనల్లో మొత్తం ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాల్పులకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు గల కార ణాలు ఇంకా తెలియరాలేదు. కాల్పులపై కాలిఫోర్నియా గవర్నర్ గెలివన్ న్యూసమ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "విషాదం వెనుక విషాదం" అంటూ ఆయన ట్వీట్ చేశారు. ఇదే సమయంలో ఐయోవా నగరంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. డెస్ మొయినెస్ ప్రాంతంలో ఓ ఎడ్యుకేషనల్ మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ జరుగుతుండగా దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులిద్దరూ 18, 16 ఏళ్ల వయసువారే. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక షికాగోలో తెలుగు విద్యార్థులపై నల్లజాతీయులు జరిపిన కాల్పుల్లో ఓ హైదరాబాదీ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు స్థానికంగా ఉన్న షాపింగ్‌మాల్‌కు వెళ్తుండగా.. కొందరు వారిని వెంబడించి దోపిడీకి పాల్పడ్డారు. వెళ్తూవెళ్తూ వారిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలోహైదరాబాద్‌కు చెందిన నందపు దేవ్‌శిష్ అనే విద్యార్థి మృతిచెందగా.. కొప్పాల సాయి చరణ్ అనే యువకుడు గాయాలపాలయ్యారు. అమెరికా లో తుపాకీ వినియోగం పెచ్చుమీరుతుందని చెప్పేందుకు ఈ ఘటనలే నిదర్శనం. ఓవైపు తుపాకీ నియంత్రణకు అక్కడి ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుండగా.. కాల్పుల ఘటనలు మరింత పెరుగుతున్నాయి. ఈ ఏడాది తొలి 23 రోజుల్లో 36 ఘటనలు జరిగాయంటే తుపాకీ వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అంటే.. సగటున రోజుకు ఒకటి కంటే ఎక్కువ ఘటనలు చోటుచేసుకున్నాయి.

## దగ్గు సిరప్‌లకు వ్యతిరేకంగా

# చర్యలు తీసుకోవాలి : డబ్ల్యుహెచ్ఓ



ఐరాస : చిన్నారుల మృతికి కారణమైన దగ్గు సిరప్‌ల తయారీ సంస్థల మధ్య ఏదైనా సంబంధం ఉందా అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) దర్యాప్తు చేపడుతోంది. ఈమేరకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆయా దేశాలను ఆదేశించినట్లు మంగళవారం సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చిన్నారుల మరణాలు జరగకుండా నిరోధించాల్సిన బాధ్యత ఉందని డబ్ల్యుహెచ్ఓ పేర్కొన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. భారత్, ఇండోనేషియాల్లో తయారైన దగ్గు సిరప్‌ల కారణంగా మూడు దేశాల్లో 300 మందికి పైగా చిన్నారులు మరణించిన సంగతి తెలిసిందే. గాంబియా, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా దేశాల్లో ఈ మరణాలు నమోదయ్యాయి. భారత్, ఇండోనేషియాలో తయారైన ఆరు ఔషధ కంపెనీలతో ఈ మరణాలు ముడిపడి ఉన్నాయని, దీంతో ఈ కంపెనీల మధ్య ఏదైనా సంబంధం ఉందా అని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపింది. జులై 2022లో గాంబియాలో మొదటగా మరణాలు నమోదయ్యాయి. అయితే చిన్నారులు సాధారణ దగ్గు కోసం తీసుకునే సిరప్‌లతో మరణాలు ముడిపడి ఉన్నాయని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. ఈ మందుల్లో డైథిలిన్ గ్లైకాల్/ ఇథిలీన్ గ్లైకాల్ అనే విషపదార్థం మోతాదుకు మించి ఉందని పరీక్షల్లో తేలింది. కంబోడియా, ఫిలిప్పీన్స్, తూర్పు తైమూర్, సెనెగల్ నాలుగు దేశాలకు ఈ విచారణను విస్తరించినట్లు ఆరోగ్య సంస్థ తెలిపింది. నాసిరకం మందులు నిర్మూలించేందుకు, నియంత్రించేందుకు తనిఖీలు ప్రారంభించాలని ఆయా దేశాల ప్రభుత్వాలకు ప్రపంచ ఔషధ పరిశ్రమ పిలుపునిచ్చింది. భారతదేశానికి చెందిన మైడెన్ ఫార్మాస్యూటికల్స్, మారియన్ బయోటెక్ కంపెనీలు మరణాలనతో ముడిపడి ఉన్నాయి. ఇప్పటికే ఈ రెండు కంపెనీలను మూతపడ్డాయి. అయితే మైడెన్ ఉత్పత్తుల్లో ఎలాంటి సమస్యలు లేవని డిసెంబర్‌లో భారత్ ప్రకటించింది.

## దారుణం : ఉద్యోగం పోతుందని

# కన్నబిడ్డను చంపిన కసాయి తండ్రి



బికనీర్ :ఉద్యోగం పోతుందని కన్న బిడ్డనే బలిగొన్నాడు ఓ కసాయి తండ్రి. ఈ ఘటన రాజస్థాన్ లోని బికనీర్ లో చోటుచేసుకుంది. ఉద్యోగం పోతుందనే భయంతో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి తన మూడో బిడ్డ, నెలల పసికందును కాలువలో విసిరేశాడు. భార్యతో కలిసి ఈ ఘోరానికి తెగబడ్డాడు. విషయం తెలియడంతో పోలీసులు ఆ భార్యాభర్తలు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. బికనీర్‌కు చెందిన జవార్ లాల్ మేఘ్వాల్ ఓ కాంట్రాక్టు ఉద్యోగి. రేపో మాపో తనలాంటి ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేస్తుందని ఎదురుచూస్తున్నాడు. మేఘ్వాల్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవలే మేఘ్వాల్ భార్య మూడో బిడ్డ (ఆడపిల్ల) కు జన్మనిచ్చింది. ఇప్పుడు ఆ పాప వయసు ఐదు నెలలు. అయితే, ముగ్గురు పిల్లలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత కోల్పోతారని మేఘ్వాల్ కు ఇటీవలే తెలిసింది. అంతేకాదు, ఇప్పటికే ప్రభుత్వ ఉద్యో గంలో ఉన్న వారు మూడో సంతానానికి జన్మనిస్తే.. ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ప్రభుత్వం ఈ రూల్ ను కఠినంగా అమలు చేస్తోం ది. ఈ విషయం తెలిసిన తర్వాత మేఘ్వాల్ ఆందోళనకు లోనయ్యాడు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం ఎప్పుడు పర్మనెంట్ అవుతుందా అని ఎదురుచూస్తుంటే.. ఉన్న ఉద్యోగమే ఊడేలా ఉందని భయపడ్డాడు

## రసాభాసగా మారిన ఢిల్లీ మునిసిపల్ హౌస్ సమావేశం



న్యూఢిల్లీ : ఢిల్లీ మునిసిపల్ హౌస్‌లో సమావేశం రసాభాసాగా మారింది. బిజెపి తీరును వ్యతిరేకిస్తూ ఆప్ సభ్యులు ఆందోళనకు దిగడంతో మొదటిసమావేశం వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో సమావేశానికి భారీ భద్రతాదళాలు, మార్షల్స్‌ను మోహరించారు. లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన సభ్యులు మొదట ప్రమాణస్వీకారం చేయడాన్ని ఆప్ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రిసైడింగ్ అధికారి సత్యశర్మ నామినేట్ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఎన్నికైన ఆప్ సభ్యులు కాకుండా ఎల్‌జి నామినేట్ చేసిన సభ్యులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయడం సిగ్గు చేటు అంటూ ఆప్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గు, సిగ్గు అంటూ నినాదాలు చేశారు. ఈ చర్యపై ఆప్ కౌన్సిలర్ ముఖేష్ గోయల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తర్వాత ఆప్ సభ్యులను ప్రమాణం చేయాలంటూ సత్యశర్మ ఆహ్వానించారు. ఆప్ సభ్యులు జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై, అంటూ నినాదాలతో సభను హోరెత్తించారు. దీంతో మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఎన్నుకోకుండానే సమావేశం వాయిదా పడింది.

# ప్రజాభిప్రాయ సేకరణ అవసరం లేదా!



విశాఖ బ్యూరో : విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో రూ.150 కోట్లతో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఆధునీకరణ పనుల పేరుతో వేలాడే జెట్టీలను నిర్మించి ప్రమాదాలుగనక చోటుచేసుకుంటే ఆ వంకతో అక్కడ నుంచి శాశ్వతంగా మత్స్యకారులను తరలించే ఆలోచన దీని వెనుక ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫింగర్ జెట్టీలు నిర్మించాలని మత్స్యకారులు కోరుతుండగా ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణానికి డిపిఆర్ సిద్ధమైంది. దీనిపై మత్స్యకారుల అభిప్రాయాలు తీసుకోకుండానే కేంద్ర, రాష్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్లాలని చూస్తున్నాయి. దీనివల్ల తమకు ఉపయోగం ఉండదని మత్స్యకారులు చెప్తున్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 11జెట్టీలు ఉన్నాయి. ఇవి మత్స్యకారులకు ఎంతోగానే ఉపయోగపడుతున్నాయి. పెరిగిన అవసరాల దృష్ట్యా ఇవి చాలడం లేదు. దీంతో, కొత్త జెట్టీల నిర్మాణం తెరపైకి వచ్చింది. అప్పట్లో రూ.40 కోట్లతో డిపిఆర్ తయారైంది.గత టిడిపి ప్రభుత్వం రూ.23 కోట్లకు పాలనా ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్రం ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒత్తిడి చేయకపోవడంతో ఆచరణ రూపం దాల్చలేదు. కేంద్రంలో అధికారంలోన్న బిజెపి ప్రభుత్వం జెట్టీల విషయంలో తన విధానాన్ని మార్చుకుంది. ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణంపై వైపు మొగ్గు చూపుతోంది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక 2019లో వీటిపై మళ్లీ చర్చ మొదలైంది. అప్పటి కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి గిరిధర్ సింగ్ విశాఖ హార్బర్‌కు విచ్చేసి రూ.100 కోట్లతో ప్రణాళికలు తయారు చేసి వెళ్లిపోయారు. కానీ, ఒక్క రూపాయీ విడుదల కాలేదు. ఈలోగా 2022లో ఈ డిపిఆర్ రూ.150 కోట్లకు ఎగబాకింది. విశాఖ ఫిషింగ్ హార్బర్ పక్కనే ప్రయివేట్ విసిటిపిఎల్ విస్తరణ బెర్తు ఏర్పాటు కావడంతో ప్రయివేట్ వ్యాపారుల లాభార్జనే ధ్యేయంగా ఫింగర్ జెట్టీకి కాకుండా ఫ్లోటింగ్ జెట్టీ దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారు. 20 ఏళ్లుగా ఒక్క వెసెల్‌ను కూడా తీయడానికి కృషి చేయలేదు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 700 వరకూ మెకనైజ్డ్ (ఆధునిక బోట్లు), మరో మూడు వేల వరకూ చిన్నచిన్న బోట్లూ ఉన్నాయి. మొత్తంగా 15 వేల మంది మత్స్యకా రులు ఈ హార్బర్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. డ్రైయింగ్ ప్లాట్‌ఫారాలు, కోల్డ్ స్టోరేజీ, శానిటేషన్ అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. 200 బోట్ల కోసం మాత్రమే గతంలో 11 జెట్టీలను నిర్మించారు. ఓ వైపు బోట్లు సంఖ్య పెరుగుతున్నా జెట్టీల సంఖ్య పెరగలేదు. మరోవైపు ఉన్న జెట్టీల్లో కొన్నింటిపై కోస్ట్‌గార్డ్‌ల పెత్తనం ఉండడంతో మత్స్యకారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో బోట్ల నిలుపుదలకు ఫిషింగ్ హార్బర్‌లో స్థలాభావం పెద్ద సమస్యగా మారింది. మత్స్యసంపదను సముద్రం నుంచి వేగంగా తెచ్చుకుని అమ్ముకోవడం, రవాణాకు అనువుగా ఉండేలా ఆధునీకరణ జరగాలని, కొత్తగా ఫింగర్ జట్టీలు నిర్మించాలని మత్స్యకారులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఫ్లోటింగ్ జెట్టీలతో సమస్యలు తలెత్తనున్నాయని, దీనిపైకి 30 మంది మత్స్యకారులు వెళితే జెట్టీ మునిగిపోవడం ఖాయమని మత్స్యకార సంఘం నాయకులు చంద్రశేఖర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఫింగర్ జట్టీపైకి వందమంది వెళ్లినా ఏమీకాదని పేర్కొన్నారు. బోట్ల యజమానులతో సమావేశం నిర్వహించి ఫ్లోటింగ్ హార్బర్ జెట్టీపై అభిప్రాయం తీసుకోలేదని ఆయన అంటున్నారు.

# సిరులు కురిపిస్తున్న కెపి ఉల్లి



చాపాడు ఉల్లి పేరు వినగానే మార్కెట్లో ఎవరి నోట విన్నా ఘాటు వినిపిస్తుంది. కెపి (కృష్ణా పురం) ఉల్లి ధరలు మరింత ఘాటుగా ఉండటంతో సాగు చేసిన రైతులకు ఈ ఏడాది సిరు లు కురిపిస్తున్నాయి. రెండేళ్ల కంటే అధిక ధరలు పలుకుతున్నాయి. ఈ ఏడాది కెపి ఉల్లికి మార్కెట్ లో మంచి డిమాండ్ ఏర్పడింది. గతంలో పండించిన పంటను అమ్మకం చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చేది. ఈ ఏడాది పంట పోలాలోకి వ్యాపారులు వరుస కడుతున్నారు. నూర్పిడి చేసిన వెంటనే కొనుగోలు చేసి తరలిస్తున్నారు.కెపి ఉల్లి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది రూ.పది సంపాదించుకునే అవకాశం ఏర్పడింది. కొన్నేళ్లుగా పండించిన పంటను అమ్ముకునేందుకు మాత్రం నానా కష్టాలు పడాల్సి వచ్చేది. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు సాగు ఖర్చులు అయ్యాయని రైతులు పేర్కొంటున్నారు .విత్తనాలు కిలో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు వెచ్చించి కొనుగోలు చేసి ఎకరాకు 23 కిలోల వంతున వినియోగించారు. ప్రస్తుతం నూర్పిడి చేసేందుకు రూ.10 వేలు ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. గత నెలలో వర్షాలు పడటంతో ఉల్లిగడ్డలు కుళ్లి ఇబ్బందికరంగా మారి దిగుబడి మాత్రం తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు. క్వింటా రూ.9500 నుంచి రూ.10 వేలు పలుకుతుండటంతో దళారులు కొనుగోలుకు ముందుకు వస్తున్నారు. రాయలసీమకు విదేశీ మారక ద్రవ్యం తీసుకువచ్చే అతి పెద్ద పంట కెపి ఉల్లి. అలాంటి విదేశీ ఎగుమతులను కేంద్ర ప్రభుత్వం గతంలో నిషేధించడంతో అమ్మకానికి రైతులు నానా అవస్థలు పడేవారు. ఈ ఏడాది రైతులకు సమస్య తొలగిపోయినది. స్థానికంగా అమ్మకం చేయాలంటే ధళారులు నిర్ణయించినదే ధర. మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని దువ్వూరు, బి.మఠం మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగయ్యే ఉల్లికి పలు రోగాలను నయం చేసే గుణం కలిగి ఆరోగ్యప్రదాయినిగా పేరుగాంచినది. రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాలో సాగైన ఉల్లిపాయలకు ఈశాన్య ఆసియా దేశాలైన సింగపూర్, మలేషియా, దుబారు, హాంకాంగ్, శ్రీలంక దేశాలలో మంచి డిమాండ్ ఉంది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై గతంలో నిషేధం విధించింది. ప్రస్తుతం నిషేధం ఎత్తివేయడంతో ధరలు బాగా ఉన్నాయి. మనదేశంలో వినియోగించే ఉల్లిపాయలకు, ఎగుమతుల అవసరాలకు పండించే ఉల్లిపాయలకు వ్యత్యాసం ఉంది. అందుకే ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి కెపి ఉల్లి ఎగుమతులపై నిషేధం తొలగించినది. జిల్లాలో మైదుకూరు, దువ్వూరు ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది 4వేల ఎకరాలలో ఉల్లి పంట సాగైంది. దాదాపుగా 15 వేల టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రైతులు ఉల్లి పంటను ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో సాగు చేయడం ఆనవాయితీ. ప్రారంభంలో క్వింటా కెపి ఉల్లి ధర రూ.8 వేలతో ప్రారంభమై ప్రస్తుతం రూ.10 వేల వరకు పెరిగాయి. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

# అక్రమంగా కర్నాటకకు కంకర తరలింపు



బొమ్మనహాల్ :అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రానికి కంకర తరలుతోంది. బొమ్మనహాల్ మండలంలోని నేమకల్ గ్రామంలోని కంకర మిషన్ల నుండి రోజూ వచ్చే కంకర బోట్, రాజి పౌడర్‌ను యాజమాన్యం కర్ణాటకకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైన్స్, జియాలజీ శాఖల నుండి అనుమతిపొందిన వారే టన్నుల ప్రకారం కంకర బోట్, రాజి పౌడర్ కర్ణాటకలో అమ్మాల్సి ఉంటుంది. కాసులకు కక్కుర్తిపడి అక్రమంగా కంకర కర్ణాటకకు తరలుతున్నా మైన్స్ అండ్ జియాలజీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ప్రయివేటు కంకర మిషన్ల యాజమన్యాంతో కుమ్మక్కై తూతూ మంత్రంగా ట్రిప్ సీట్లు మంజూరుచేసి జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండిపడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కంకర మిషన్ యజమానులు సైతం బళ్లారిలో నివాసం ఉంటున్నందున వారి వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. అధికారులు కంకర తోలేందుకు స్థానికంగా ఉన్న టిప్పర్లు, ట్రాక్టర్ల యజమానులకు అనుమతులు ఇవ్వకుండా కర్నాటకలోని బళ్లారిలో ఉండే వ్యాపారులకు టిప్ సీట్లు అందజేస్తున్నట్లు సమాచారం. బొమ్మనహాల్ మండలంలో కంకర ఫ్యాక్టరీలు బోలెడు ఉన్నా స్థానికంగా భవన నిర్మాణాలకు కంకర అందుబాటులో ఉండడంలేదు. ప్రతిరోజు సుమారు 20 టిప్పర్ల పైబడి కంకర కర్ణాటక రాష్ట్రానికి వెళ్తున్నట్లు నెమకల్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆంధ్రాలో కంకర మిషన్లు ఉన్నా లాభాలు మాత్రం కర్ణాటక వారికే దక్కుతున్నాయని వాపోతున్నారు. పునాదులకు అవసరమైన బోట్ రాస్ తమకు దొరకడం లేదు.. కర్ణాటకలోని వారికి మాత్రం కేవలం గంట సమయంలోనే అందిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ అనుమతులు లేని కార్ణాటక టిప్పర్లు ఆంధ్రాలో ప్రవేశించి కంకర లోడు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. క్వారీల్లో 20 అడుగుల లోతు మాత్రమే బ్లాస్టింగ్ చేయాలి. సుమారు 50 అడుగులకు పైబడి బ్లాస్టింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైన్స్ అండ్ జియాలజీ అధికారులు అక్రమ కంకర రవాణాను అరికట్టి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


# అభ్యంతరాలుంటే తెలపండి : కలెక్టర్



చిత్తూరు:ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ విడుదల చేయడం జరిగిందని, అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గ్రాడ్యుయేట్లు, టీచర్ల ఓటర్ల జాబితాలను విడుదల చేయడం జరిగిందని అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చునని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆధార్ లింకేజీ మార్చి 31వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్రోల్మెంట్ అధికారిగా వ్యవహరిస్తున్న డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ 2023 మేరకు ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 15లక్షల 43వేల 730 మంది ఉన్నారని, ఇందులో పురుషులు 7,65, 833 కాగా, మహిళలు 7,77,784 మంది ట్రాన్స్ జెండర్‌లు 113 మంది ఉన్నారని తెలిపారు. ప్రతి 1000 మంది పురుషులకు 1016 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా మహిళలు ఎక్కువగా నగిరిలో ఉన్నారని తక్కువగా కుప్పం నియోజకవర్గంలో ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫైనల్ జాబితా విడుదల చేయడం జరిగిందని, చిత్తూరు జిల్లాలో 54,237 మంది గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోగా, టీచర్ల స్థానానికి సంబంధించి 3,545 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. మొత్తం ఎమ్మెల్సీ స్థానానికి గాను ప్రస్తుత ఆరు జిల్లాల పరిధిలో 383061 మంది, టీచర్ల స్థానానికి 26, 888 మంది ఓటర్లుగా నమోదు అయి ఉన్నారని ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇవ్వవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో వారీగా ఇప్పటికే జాబితాలు ఇవ్వడం జరిగిందని ప్రతి 14మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇటీవల మార్పులు చేర్పుల్లో కొంత సంఖ్య పెరగడంతో ఈ ప్రతిపాదనలను తిరిగి పంపడం చేశామని తెలిపారు. ఆధార్ అప్డేషన్‌కు సంబంధించి మార్చి31 వరకు సమయం ఉందని ఈ కార్యక్రమం వేగవంతంగా చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆ విధంగా అందరూ కషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే నామినేషన్ల రోజు వరకు స్వీకరించడం జరుగుతుందని, టీచర్ల ఓటు నమోదు కార్యక్రమంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్, ప్రతి ఆర్డీవో కమిటీ మెంబర్లుగా ఉంటారన్నారు. జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌డిసి పర్వీన్, ఆర్డీవోలు శివయ్య, సజన ఇతర తహశీల్దార్లతో పాటు రాజకీయ పార్టీల నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగారాజు, బహుజన సమాజ్ పార్టీ నుంచి నాగరాజు, బిజెపి నుంచి రామభద్ర, సిపిఐ నుంచి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి మురుగేష్ లు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య డిమాండ్



ఒంగోలు : ప్రధాని నరేంద్ర మోడీ రైతు సంఘాల నేతలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిల భారత కిసాన్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య డిమాండ్ చేశారు. ఈనెల 26న ఒంగోలులో నిర్వహిస్తున్న ట్రాక్టర్ల నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా రైతు సంఘాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ ఉత్తర భారతదేశం హర్యానాలోని జుండ్ కేంద్రంగా ఈనెల 26న లక్ష ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ రైతు సంఘాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో రైతులు ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా 5,405 రైతు సంఘాలు ఆధ్వర్యంలో ఏడాది పాటు నడిచిన ఉద్యమం చారిత్రాత్మకమన్నారు. ఈ ఉద్యమాన్ని ప్రపంచం గుర్తించిందని, ఐక్యరాజ్యసమితి తమ మద్దతును ఇచ్చిందన్నారు. చివరకు సుప్రీంకోర్టు కూడా కొన్ని రోజులపాటు రైతాంగ ఉద్యమాన్ని ఆపివేయాలంటూ పదేపదే కోరిందన్నారు. చివరకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత జాతికి క్షమాపణలు చెబుతూ మూడు చట్టాలను రద్దు రద్దు చేశారన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ రాతపూర్వకంగా ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందుకు నిరసనగా ఈనెల 26న ట్రాక్టర్ల నిరసన ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు, పట్టణాలలోని అల్పాదాయ వర్గాలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను భాగమైన స్వామినాథన్ సిఫార్సులకు చట్టబద్ధం చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మాండూస్ తుఫాన్ తో ప్రకాశం జిల్లాలో 11,000 ఎకరాలలో పొగాకు పంట దెబ్బతిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వంతోపాటు, పొగాకు బోర్డు గుర్తించిందన్నారు. బోర్డు వద్ద రైతులకు సంబంధించిన రూ.635 కోట్లు నగదు ఉందని, విపత్తు సమయంలో కేంద్రం వెంటనే స్పందించి బోర్డు ద్వారా పొగాకు రైతులకు పరిహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు రూ. 1200 కోట్లు వెంటనే మంజూరు చేసి సెప్టెంబర్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మాబు మాట్లాడుతూ చారిత్రాత్మక ఉద్యమాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలివిగా విరమింపచేశామని అనుకుంటుందని, రైతాంగ ఉద్యమం తాత్కాలిక విరమణ మాత్రమేనని తెలిపారు.

# ఈసురోమంటున్న ఇళ్ల నిర్మాణం



గుంటూరు జిల్లాప్రతినిధి : జగనన్న కాలనీల్లో పక్కా గృహ నిర్మాణం మందకొడిగా సాగుతోంది. ఇప్పటి వరకు పలు కారణాలతో ఇళ్ల నిర్మాణం వేగం పుంజుకోలేదు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 69,912 ఇళ్లను తొలిదశలో మంజూరు చేయగా ఇప్పటి వరకు మ్యాపింగ్ చేసిన వాటిల్లో 63,361 ఇళ్లను చేపట్టారు. వీటిల్లో కేవలం 8,705 ఇళ్లు మాత్రమే పురోగతిలో ఉన్నాయి. వీటిని ఉగాది నాటికి పూర్తి చేయించాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు సూచించింది. ఒక్కో ఇంటికి రూ.లక్షా 80 వేలు, మరో 35 వేలు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి మొత్తం రూ.2.15 లక్షలతో ఇళ్ల నిర్మాణం చేపట్టినా ఇప్పటి వరకు పూర్తయిన ఇళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. మొదటి, రెండు కేటగిరిల్లో లబ్ధిదారులే ఇళ్లు నిర్మించుకునేలా చేపట్టినవి 41 వేల వరకు ఉన్నాయి. ప్రభుత్వమే నిర్మించి ఇచ్చేలా మరో 22 వేలు ఇళ్లు ఉన్నాయి. గుంటూరు నగర వాసులకు దాదాపు 62 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వగా 20 వేల ఇళ్లు తొలిదశలో నిర్మించాలని నిర్ణయించారు. పేరేచర్ల, ఏటుకూరు, లాం, కొర్నేపాడు, బుడంపాడు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. కొర్నేపాడులో ఒక కాలనీలో ఇంత వరకు ఒక్క ఇల్లు కూడా చేపట్టలేదు. ఇక్కడ మౌలిక సదుపాయాలు లేవు. రెండో కాలనీలో వందల సంఖ్యలో చేపట్టారు.గుంటూరు నగర వాసులకు ఇళ్లు కేటాయించిన పేరేచర్ల జగనన్న కాలనీలో18 వేల ఇళ్లు మంజూరు చేయగా 10 వేల ఇళ్లు కాంట్రాక్టరు ద్వారానే నిర్మించాలని తలపెట్టారు. కానీ ఇంత వరకు పట్టుమని 10 ఇళ్లుకూడా పూర్తి చేసి గృహ ప్రవేశం చేయించలేకపోయారు. మెప్మా, డిఆర్‌డిఎ ద్వారా జిల్లా మొత్తం మీద 25 వేల మందికి రూ.35 చొప్పున రుణాలు ఇప్పించినట్టు అధికారులు చెబుతున్నారు. అయినా ఇళ్లు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.లక్షా 80 వేలు కేటాయించి ఇసుక ఉచితంగా, సిమెంటు, ఇనుము ఇతర మెటీరియల్ తక్కువ ధరకు సరఫరా చేస్తామని అధికారులు ప్రకటించారు. కానీ 48 నుంచి 72 అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న పక్కా ఇళ్లకు కనీసం నాలుగు నుంచి ఐదు లక్షలు ఉంటేనే పూర్తవుతాయని లబ్ధిదారులు చెబుతున్నారు. కానీ ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో నిర్మాణం కష్టమని తెలిసినా అధికారులు లబ్ధిదారులపై వివిధ రూపాల్లో వత్తిడి తెస్తున్నారు.

# ప్రజలకు మంచి చేసే లక్ష్యంతో కలిసి పనిచేయండి

## - ఎమ్మెల్యే నంబూరు



అమరావతి:ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు కలిసి పని చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచించారు. మండల కేంద్రమైన అమరావతి లోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ కళ్యాణ మండపంలో గృహసారథుల నియామకంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందజేయాలన్న లక్ష్యంతో
ముఖ్య మంత్రి వైఎస్ ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను నియమిస్తున్నారన్నారు. ఇప్ప టికే నియోజకవర్గంలో 72 సచివాలయాలకు కన్వీనర్ల నియామకం పూర్తైందన్నారు. అమ రావతి మండల పరిధిలోని మల్లాది గ్రామానికి చెందిన భవిరిశెట్టి హనుమంతరావును మండల సచివాలయాల కన్వీనర్‌గా నియమించడం జరిగిందన్నారు.

# ఈ రోడ్లు వేసేదెన్నడో..!



వీరవాసరం:నిధులున్నా పనులు ప్రారంభించని స్థితిలో వీరవాసరం-పెనుమంట్ర ఆర్‌అండ్‌బి రహదారి అధ్వానంగా ఉంది. నాలుగేళ్లుగా ఈ మార్గంలో అనేక అవస్థలు పడి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నా అధికారులు ఈ రహదారి నిర్మాణంపై దృష్టిసారించడం లేదనే విమర్శలున్నాయి. ఈ మార్గంలో వీరవాసరం రైల్వే గేటు నుండి సుమారు మూడు కిలోమీటర్ల వరకు పటిష్టపర్చడానికి న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డిబి) నుండి సుమారు ఐదున్నర కోట్ల నిధులు మంజూరయ్యాయి. పనులు చేపట్టడానికి కాంట్రాక్టు సైతం ఖరారైంది. ప్రస్తుతమున్న రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా సర్వే పూర్తి చేసి కొన్నిచోట్ల కల్వర్టుల నిర్మాణం కూడా పూర్తి చేశారు. అయితే రోడ్డు విస్తరణ పనులు మాత్రం ఇంకా మొదలు కాలేదు. రోడ్డు విస్తరణ, అభివృద్ధికి నిధులు మంజూరవ్వడంతో అధికారులు కనీసం గోతులు కూడా పూడ్చకుండా వదిలేశారు. అదే సమయంలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో
జనాలకు కష్టాలు తప్పడం లేదు. ఏళ్ల తరబడి ఈ రహదారి విస్తరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉన్నా అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు స్పందించకపోవడం గమనార్హం. విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో రోడ్డు వర్షాకాలంలో పెద్దపెద్ద గోతులతో నిండి ఉంటుంది. ఈ గోతుల్లో పడి అనేక మంది గాయాల పాలైన పరిస్థితీ ఉంది. ఈ ప్రాంతంలో అడపాదడపా మరమ్మతులు చేస్తున్నా కొద్దిరోజులకే మళ్లీ యథాస్థితికి చేరడంతో ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులకు కష్టాలు మాత్రం తప్పడం లేదు.

# జీజీహెచ్‌లో కరవైన భద్రత

మంచిర్యాల : భద్రతా వైఫల్యం జీజీహెచ్(ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి)లో కొనసాగుతోంది. గతంలో పలుమార్లు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి పసికందులను మరుగుదొడ్డిలో వదిలిన సంఘటనలు అనేకం ఉన్నాయి. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం, అన్ని చోట్ల అందుబాటులో లేకపోవడంతో గుర్తించడం కష్టంగా మారిన విషయం తెలిసిందే. ఇటీవల రెండు ఏసీలకు సంబంధించిన భాగాలు చోరీకి గురవడంతో పర్యవేక్షకులు ఫిర్యాదు చేశారు. సిబ్బంది దృష్టిలో ఉన్న వస్తువుల వివరాలు మాత్రమే తెలుస్తున్నాయి. తెలియని, పట్టించుకోని సామగ్రి ఏ మేరకు దొంగలపాలవుతుందో ప్రశ్నార్థకంగా మారింది. అయినా జీజీహెచ్ నిర్వాహకులు భద్రతపై దృష్టి సారించడం లేదు. ప్రస్తుత జీజీహెచ్‌లో దాదాపు 60 కెమెరాలు అందుబాటులో ఉన్నాయని, వైద్యారోగ్యశాఖకు సంబంధించిన పలు విభాగాల నుంచి మంజూరైనట్లు ఇక్కడి సిబ్బంది చెబుతున్నారు. వీటి పర్యవేక్షణ ఆరోగ్యశ్రీ గదితో పాటు సూపరింటెండెంట్ కార్యాలయంలో ఉన్నట్లు తెలుస్తోంది. వేర్వేరు సమయాల్లో రావడం, ఇప్పటికే ఉన్నచోట అమర్చడం, పాతవి పనిచేస్తున్నాయా లేదో పరిశీలించకపోవడంతో ఏ ప్రాంతంలో ఎన్ని వినియోగంలో ఉన్నాయో అవగాహన లేకుండా పోయింది. ఇదే ఆసుపత్రి గతంలో ఏరియా, ఆ తర్వాత జిల్లా, ప్రస్తుతం జీజీహెచ్‌గా మారడంతో పర్యవేక్షణలో గందరగోళం నెలకొంది. వీటిపై ఇప్పుడిప్పుడే దృష్టిసారిస్తున్నట్లు, సీసీ కెమెరాల పనితీరు మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నట్లు ప్రస్తుత అధికారులు వివరణ ఇస్తున్నారు. ఇది జీజీహెచ్‌లోని సాధారణ ప్రసవాలు నిర్వహించే గది వెనుకభాగం. ఇటీవల దీనికి సంబంధించిన ఏసీ విడి భాగాన్ని ఇలా తీగను తొలగించి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. దీంతో పాటు



మరొకటి కూడా చోరీకి గురైంది. దీనిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతంలోని ప్రహరీ ఎత్తు చాలా తక్కువగా ఉండటం, సీసీ కెమెరాలు ఒక్కటి కూడా ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలుస్తోంది. ఇక్కడ కనిపిస్తున్న సీసీ కెమెరా కనెక్షన్ లేకుండా ఇలా అలంకారప్రాయంగా అమర్చి ఉంచారు. సీటీస్కాన్ గదికి వద్ద ఉన్న ఈ కెమెరా వినియోగంలో ఉంటే రెండో ద్వారం నుంచి రాకపోకలు సాగించే దృశ్యాలు కనిపించే అవకాశముంటుంది. ఇది.. శవాల భద్రపరిచే గదికి వెళ్లేదారి. ఈ పక్కన రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రానికి కేటాయించిన గదుల వెనుక భాగం ఉంటుంది. ఇక్కడ ఏసీలకు సంబంధించిన సామగ్రి ఇలా బయటే కనిపిస్తాయి. ఈ ప్రాంతంలోనూ ఒక్క సీసీ కెమెరా అమర్చలేదు. రాత్రి వేళల్లో ఇటువైపు ఎవరు వచ్చినా తెలియదు.. ఏ వస్తువు దొంగలించినా దొరికే పరిస్థితి ఉండదు.

# అక్రమ నిర్మాణాలపై ఆన్‌లైన్ ఫిర్యాదు అస్త్రం



పాల్వంచ :ఇకపై అనుమతుల్లేకుండా నిర్మాణాలు జరిగినా.. చెరువు శిఖం భూములు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా నేరుగా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయొచ్చు. ఇందుకోసం పురపాలక శాఖ ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తెచ్చింది. ప్లాట్లు, అక్రమ వెంచర్లు, లేఔట్లపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు వీలుకల్పించారు. ఫిర్యాదులను పరిశీలించి నిర్ణయాలు అమలు చేసేందుకు మూడు దశల్లో బృందాలు ఏర్పాటు చేశారు. మొదటి దశ(ఎల్-1)లో తహసీల్దార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, అగ్నిమాపక, ఆర్అండ్‌బీ అధికారితో కూడిన (ఎన్‌ఫోర్స్‌మెంట్) బృందం ఉంటుంది. ఎల్-2లో పట్టణ ప్రణాళిక అధికారి (కమిషనర్ సహా), ఎల్-3లో సబ్ కలెక్టర్, కలెక్టరుతో కూడిన కమిటీ ఉంటాయి. కమిషనర్ దశలో తీసుకున్న నిర్ణయాన్ని ఉన్నత స్థాయి అధికారుల అనుమతితో అమలు చేస్తారు. రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ కార్యాలయం పోర్టల్‌ను పర్యవేక్షిస్తోంది. ఉభయ జిల్లాల్లో అనుమతి లేని నిర్మాణాలు పెద్ద సంఖ్యలో ఉన్న నేపథ్యంలో పోర్టల్ పద్ధతిని బల్దియాలు సద్వినియోగం చేసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై సమాచారం ఇచ్చేలా పురవాసులను ప్రోత్సహించటంతోపాటు వారికి తగిన భరోసా ఇవ్వాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పురపాలకాల్లో అనుమతుల్లేని నిర్మాణాలు కోకొల్లలు. భద్రాద్రిలోని నాలుగు పురపాలకాల్లో ఇటీవల జోరుగా సాగుతున్నాయి. టీఎస్-బీపాస్ ద్వారా అనుమతులకు దరఖాస్తు చేసుకునే వీలుంది. అయినా కొందరు పట్టించుకోవడం లేదు. నిర్మాణాలు యథేచ్ఛగా సాగిస్తూ ఆదాయానికి గండికొడుతున్నారు. శివారు కాలనీల్లో ఈ పరిస్థితి అధికం. అనుమతి లేనికట్టడాలను కూల్చివేసేందుకు బీపాస్‌లో భాగంగా నాలుగు శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశారు. వారు సొంత పనులకే సమయం చాలడం లేదంటున్నారు. చాలామంది అనుమతి తీసుకుని ఆపై నిర్మాణాలు చేపట్టడంలో నిబంధనలు విస్మరిస్తున్నారు. వీరి విషయంలో కచ్చిత పరిశీలన, తగిన సమయం అవసరం. అసలు అనుమతి లేకుండా నిర్మిస్తే మాత్రం నోటీసు లేకుండానే కూల్చివేయవచ్చు. పట్టణ పరిధిలో ఏదైనా అక్రమ నిర్మాణం, ఆక్రమణ జరిగితే పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదుదారు పూర్తిపేరు, ఈ-మెయిల్ ఐడీ, నిర్మాణం, లేదా ఆక్రమణ జరిగిన ప్రాంతం పేరు, ఫొటోలు జతచేయాలి. 'ఎల్-1' బృందం ఈ ఫిర్యాదును పరిశీలిస్తుంది. చర్యలు తీసుకోదగినదైతే టీపీవోల(ఎల్-2) పరిశీలనకు పంపుతారు. టీపీవోలు వివరాలు పరిశీలించి కమిషనర్‌కు పంపుతారు. నిర్మాణం అక్రమమా? సక్రమమా? ఒకవేళ అక్రమం అయితే జరిమానా విధించాలా? కూల్చివేయాలా అనే నిర్ణయాన్ని తీసుకుంటారు. తిరిగి పరిశీలన, తుది చర్యలు తీసుకోవాలని ఎల్-1కు సిఫార్సు చేస్తారు. త్వరలో ఎన్‌ఫోర్స్‌మెంట్ పోర్టల్ పురపాలకాల్లో అందుబాటులోకి రానుంది. ఇప్పటికే ఎల్-1, ఎల్-2లోని టీపీవోలు, ఇతర సిబ్బందికి శిక్షణ ముగిసింది. త్వరలో ఉన్నతస్థాయి అధికారులకు ఈ కార్యక్రమం చేపడతారు. పురపాలకాల ఆదాయాలకు గండికొడుతున్న అక్రమార్కులపై వేగంగా చర్యలు చేపట్టేందుకు ఈ విధానం తోడ్పడుతుంది. ఇందులో ప్రజల బాధ్యతపైనా అవగాహన కల్పిస్తాం.

# ఇంటింటా చెత్త సేకరణ అంతంతే



సిద్దిపేట :జిల్లాలోని బల్దియాల్లో చాలాచోట్ల ఇంటింటా చెత్త సేకరణ మందకొడిగా సాగుతోంది. దీంతో కొందరు తడి, పొడి చెత్తను రోడ్ల పక్కన పారేస్తుండడంతో కాలనీలు కంపుకొడుతున్నాయి. గాలులకు పాలిథీన్ సంచులు, కాగితాలు ఇళ్లలోకి వచ్చిపడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇంటింటా చెత్తసేకరణ నూరు శాతం చేపట్టి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం తరుచూ చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణలో పెట్టడం లేదు. నామ్‌కే వాస్తేగా కొన్ని వార్డుల్లో చెత్తసేకరణ చేపట్టి చేదులు దులుపుకొంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని బల్దియాల్లో పరిశీలించగా సిద్దిపేట మినహా మిగతా వాటిలో పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. దుబ్బాక పురపాలికలో రోజూ ఏర్పడుతున్న చెత్తతో ప్రజలు తిప్పలు పడుతున్నారు. పురపాలికలో 20 వార్డులు, 35 వేల జనాభా ఉంది. రోజూ పట్టణంలో 8- 10 టన్నుల చెత్తను 6 ఆటోలు 2 ట్రాక్టర్ల ద్వారా సేకరిస్తున్నారు. పురపాలికలో డీఆర్‌సీసీ కేంద్రం ఏర్పాటు పూర్తి స్థాయిలో సిద్ధం కాకపోవడంతో తాత్కాలికంగా పట్టణ శివారులో, మరికొన్ని చోట్ల పాడుబడిన బావుల వద్ద వేస్తున్నారు. ఉన్న 8 వాహనాలు పురపాలికలో చెత్త సేకరణకు సరిపోవడం లేదు. 3, 4 రోజులకోసారి వచ్చే చెత్త సేకరణ వాహనాలతో కొంత మంది ప్రజలు ఇంట్లోని చెత్తను అక్కడక్కడా బయట వేస్తున్నారు. చేర్యాల బల్దియాలో 12 వార్డులున్నాయి. ఇక్కడ 18,310 జనాభా ఉంది. ఇంటింటా చెత్తసేకరణ 70 శాతం మాత్రమే సాగుతోంది. ప్రధాన రహదారి వెంట రోడ్డుకిరువైపులా, ఆకునూరు వెళ్లేదారి, అంబేద్కర్ నగర్ శివారులో చెత్త పారబోస్తుండటంతో పారిశుధ్య సమస్య ఏర్పడుతోంది. హుస్నాబాద్ పురపాలికలో 20 వార్డులున్నాయి. 30వేల జనాభా ఉంది. ఇక్కడ ఇంటింటా 95 శాతం చెత్త సేకరిస్తున్నా దాన్ని డంపింగ్‌యార్డుకు తరలించాక 30 శాతమైనా వేరు చేయడం లేదు. పోగేసిన చెత్తను తగలబెడుతుండటంతో దట్టమైన పొగలు అలముకుంటున్నాయి. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ బల్దియాలో 20 వార్డులున్నాయి. ఇక్కడ 9వేల ఇళ్లు, 55 వేల జనాభా ఉంది. నియోజకవర్గ కేంద్రం కావడంతో ఇక్కడ వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, వేడుక మందిరాలున్నాయి. నిత్యం దాదాపు 18 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. 100కుపైగా కార్మికులు పారిశుధ్య పనులు చేస్తున్నారు. ఇంటింటా వాహనాల ద్వారా చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేపట్టకపోవటంతో గజ్వేల్ శివారులోని తూప్రాన్ రోడ్డు, ప్రజ్ఞాపూర్‌లోని 4వ వార్డు, ముట్రాజ్‌పల్లి శివారు, రాజీవ్ రహదారి పక్కన, ప్రజ్ఞాపూర్ బస్సు డిపో సమీపంలో చెత్త పారబోస్తున్నారు. డంపింగ్ యార్డు నిర్మించినా పూర్తిస్థాయిలో చెత్తను వేరుచేయడం లేదు.

# ప్రమాదకర బావులకు రక్షణ గోడలు ఏవీ?

ముస్తాబాద్:ప్రధాన రహదారుల పక్కన ఉన్న బావులతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. ప్రధాన రోడ్డే కదా అంటూ వాహనదారులు ఇష్టారీతిన రయ్ రయ్ మంటూ వెళుతుంటారు. అయితే రోడ్ల పక్కన చెట్ల పొదల మధ్య ఉన్న బావుల వద్ద రక్షణ గోడలు లేవు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టలేదు. వాహనదారులు అదుపు తప్పితే ఊహించని ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉంది. అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రధాన రోడ్ల పక్కన ఉన్న బావులను గుర్తించి రక్షణ గోడల ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకున్న నాథుడు లేడు. ముస్తాబాద్ మండలం లోని గ్రామాల్లో ప్రధాన రోడ్ల పక్కనే వ్యవసాయ, నిరుపయోగంగా ఉన్న బావులు ఉన్నాయి. వాటి చుట్టూ పిచ్చి మొక్కలు, చెట్లు ఏపుగా పెరిగాయి. దీంతో బావుల ఆనవాళ్లు కనిపించకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. ముస్తాబాద్ నుంచి మొర్రాయిపల్లె, చీకోడ్ నుంచి ముచ్చర్ల వెళ్లే రోడ్డు పక్కన, ముస్తాబాద్ నుంచి కామారెడ్డి వెళ్లే ప్రధాన రోడ్డులో చెట్ల పొదల మధ్య వ్యవసాయ బావులు ఉన్నాయి. అలాగే ముస్తాబాద్ నుంచిమద్దికుంట వెళ్లే రోడ్డుపక్కన, మద్దికుంట ఎస్సీ కాలనీలో రోడ్డు పక్కన,పోత్గల్ నుంచి ఆవునూర్ వెళ్లే రోడ్డుపక్కన, తెర్లుమద్ది నుంచి సేవాలాల్‌తండా మార్గంలో ఉన్న బావుల వద్ద రక్షణ గోడలను నిర్మించలేదు. ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. వీటితోపాటు మండలంలోని మరికొన్ని గ్రామాల్లోనూ బావులు ఉన్నాయి. వ్యవసాయ బావులైతే రక్షణ గోడలు నిర్మించుకునేలా సంబంధిత రైతులకు అవగాహన కల్పించాలి. నిరుపయోగంగా ఉన్నవి అయితే



వాటిని పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. అధికారులు మాత్రం వీటిని పట్టించుకోవడం లేదు. వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రోడ్డు పక్కన ఉన్న ప్రమాదకర బావుల వద్ద అడ్డుగోడలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. ప్రమాదం పొంచి ఉంది. బావుల వద్ద అడ్డుగోడలు నిర్మించలేదు. రాత్రి వేళలో మితిమీరిన వేగంతో రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి పరిస్థితుల్లో వాహనాలు అదుపు తప్పితే బావుల్లో పడి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ప్రమాదాలు జరిగినప్పుడే సంబంధిత అధికారులు ఒకటి, రెండు రోజులు హడావుడి చేస్తారు. తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు. రోడ్ల పక్కన చెట్ల పొదల మధ్య ఉన్న ప్రమాదకర బావులను గుర్తించాలి. వ్యవసాయ బావులైతే సంబంధిత రైతులతో మాట్లాడి అడ్డుగోడలు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలి.


# మత్స్య శాఖకు మచ్చలు

ఖమ్మం: ఖమ్మం జిల్లాలో అధికారులు మొదలు కింది స్థాయి సిబ్బంది వరకూ కొంతమంది వ్యవహార శైలితో శాఖకు అవినీతి మచ్చలు అంటుకుని వదలడం లేదు. ఇటీవలి ఏసీబీ సోదాలు, అధికారుల సస్పెన్షన్లకు కారణమైన ఘటనలకు తోడు ఇంకా శాఖలో అనేక అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. పూర్వ ఖమ్మం జిల్లాలో మత్స్య శాఖకు వైరా డివిజన్ కీలకం. వైరా జలాశయంలో నిషేధిత సమయంలో చేపల వేటకు అనుమతి ఇచ్చే క్రమంలో సొసైటీ ప్రతినిధుల నుంచి నగదు డిమాండ్ చేసి, వారం క్రితం ఏకంగా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి (ఎఫ్‌డీవో) బుజ్జిబాబు సస్పెండ్ అయ్యారు. కాంట్రాక్టు ఉద్యోగి మురళీని శాశ్వతంగా తొలగించారు. కీలక అధికారి సస్పెండ్ కావడంతో ఇక్కడ ఇన్‌ఛార్జిగా ఏడీని నియమించారు. ప్రస్తుతం వైరా కేంద్రంగా శాఖాపరంగా చేపట్టాల్సిన ముఖ్య కార్యక్రమాలున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలో చేపపిల్లల ఉత్పత్తి చేసే ఏకైక కేంద్రం వైరా. ఏటా మూడు కోట్ల చేపపిల్లల ఉత్పత్తి లక్ష్యం ఉంటుంది. దీంతోపాటు కొరమీను ఉత్పత్తికి రాష్ట్ర స్థాయిలోనే ఇక్కడి కేంద్రాన్ని ఎంపిక చేశారు. గత వర్షాకాల సమయంలో ఇక్కడ కొరమీను చేపపిల్లల ఉత్పత్తి విజయవంతమైందని అధికారులు ప్రకటించారు. కానీ ఎంతమేరకు సత్ఫలితాలు ఇచ్చిందన్న విషయంలో స్పష్టత లేదు. భువనేశ్వర్‌లోని జాతీయ మంచినీటి చేపల ఉత్పత్తి కేంద్రం(సిఫా)తో ఒప్పందం చేసుకుని అక్కడ నుంచి వచ్చిన శాస్త్రవేత్తల సూచనలతో ఈ ఉత్పత్తి చేశారు. రాబోయే వర్షాకాలంలో ఈ ఉత్పత్తి మళ్లీ చేయాలి. దీనికి తోడు సాధారణ బంగారుతీగ, కట్ల, రోహు వంటి చేపపిల్లల ఉత్పత్తి సైతం చేపట్టాల్సి ఉంది. చేపపిల్లల ఉత్పత్తికి ఈసరికే అవసరమైన వనరులు, చేపల తొట్లు,



ఇతర ఏర్పాట్లు చేసుకోవాలి. పూర్తి స్థాయిలో దిగుబడి సాధనకు కావాల్సిన కసరత్తు చేపట్టాలి. వైరాలో ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉంది. సిబ్బంది లేకపోవడంతో వసతులు కనుమరుగైనా గాడినపెట్టే వారు లేరు. ముఖ్యమైన అధికారి లేకపోవడంతో పాటు కింది స్థాయి పోస్టులు ఖాళీగా ఉండటంతో పరిస్థితి చక్కబడటం లేదు. జిల్లా వ్యాప్తంగా కొద్ది రోజులుగా సభ్యత్వాల నమోదు కోసం మత్స్యకారులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ విషయంలోనూ భారీ అవకతవకలు, అవినీతిని ప్రోత్సహించే చర్యలకు ఊతమిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు మిన్నకుంటున్నారు. సొసైటీల పరిధిలో ఉన్న చేపల చెరువుల్లో చేపల వేటకు అనుమతి కోసం నగదు డిమాండ్ చేస్తున్నారు. సభ్యత్వాలు ఇచ్చేందుకు ప్రతిభా పరీక్ష నిర్వహించాలి. ఇందుకు కూడా నగదు డిమాండ్ చేస్తున్నారు. అంతటా ఇదే పరిస్థితి.

# విద్యుత్తు ఉత్పత్తికి సన్నాహాలు



జ్యోతినగర్:అవాంతరాలు, అనేక సవాళ్లను అధిగమించిన ఎన్టీపీసీ యాజమాన్యం తెలంగాణ విద్యుత్తు ప్రాజెక్టును అందుబాటులోకి తెచ్చేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. ఇందులో భాగంగా రెండుమూడు రోజుల్లో 800 మెగావాట్ల 1వ యూనిట్‌ను లైటప్ చేయనున్నారు. జనవరి 7న 1వ యూనిట్‌ను లైటప్ చేసే క్రమంలో బాయిలర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. రెండు నెలల పాటు నిశితంగా అన్వేషించి సాంకేతిక లోపాలను గుర్తించి మరమ్మతులు పూర్తి చేయగలిగారు. మార్చి 10వ తేదీ లోగా 800 మెగావాట్ల 1వ యూనిట్ బాయిలర్‌ను ప్రత్యేక ఆయిల్‌తో మండించి ప్రారంభించనున్నారు. ప్రయోగాత్మకంగా ప్రారంభమైన వారం రోజుల అనంతరం బొగ్గుతో బాయిలర్‌ను నడిపించనున్నారు. బాయిలర్‌ను పూర్తి స్థాయిలో మండించిన అనంతరం టర్బైన్, జనరేటర్లను అనుసంధానం చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం విద్యుత్తును ఉత్పత్తి దశలోకి తీసుకువచ్చి కొన్ని రోజులపాటు ట్రయల్ రన్ చేపట్టనున్నారు. అనంతరం మార్చి చివరి వారంలో కమర్షియల్ ఆపరేషన్ డిక్లేర్(సీవోడీ) ప్రకటిస్తారు. దీంతో 800 మెగావాట్ల 1వ యూనిట్‌లో పూర్తి స్థాయిలో విద్యుత్తును ఉత్పత్తి దశలోకి తీసుకువస్తారు. బూడిద నిల్వ కేంద్రం పనులు 1వ, 2వ యూనిట్లకు సంబంధించి దాదాపు పూర్తయ్యాయి. ఎన్టీపీసీ జలాశయం సమీపంలో దాదాపు 200 ఎకరాల్లో బూడిద నిల్వ కేంద్రాన్ని సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ ప్రాజెక్టు ఆవరణలో దాదాపు 8 లక్షల టన్నుల బొగ్గును నిల్వ చేయటానికి బొగ్గు నిల్వ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో నిర్మించారు. దీనికి అనుసంధానంగా రైల్వే లైన్‌ను పూర్తి చేయగలిగారు. ఇంధనం కోసం వినియోగించే బొగ్గు ఇప్పుడిప్పుడే సింగరేణి నుంచి నిల్వ కేంద్రానికి చేరుకుంటుంది. 1వ యూనిట్‌ను పూర్తి స్థాయిలో ఉత్పత్తి దశలోకి తీసుకురాగానే విడుదలయ్యే బూడిదను సమీపంలోని జలాశయంలో నిల్వ చేసి ఇతర అవసరాలకు వినియోగించనున్నారు.

# వైకాపా నాయకుల దౌర్జన్యం!



కొత్తచెరువు,:కొత్తచెరువు మండలం ఇరగంపల్లిలో అధికార పార్టీకి చెందిన కొందరు చేదబావి పూడ్చివేయడం వివాదానికి దారి తీసింది. ఈఘటన ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక జనసేన పార్టీకి చెందిన ఇద్దరు యువకులు గ్రామంలోని పురాతన చేదబావిలోని పూడికను తొలగించారు. ఇది వరకే రెండు బావులు పూడుకుపోవడంతో రానున్న ని దృష్టిలో ఉంచుకొని బావిని అందుబాటులోకి తెచ్చారు. ఇది అధికార పార్టీకి చెందిన నాయకులకు రుచించలేదు. గ్రామంలో ఏదైనా చేస్తే మేమే చేయాలి, పూడిక తొలగించిన బావిని పూడ్చివేస్తామని అడ్డుపడ్డారు. ఆదివారం రాత్రి ఉన్నపళంగా సర్పం చి భర్త జేసీబీతో బావిని పూడ్చడానికి పూనుకున్నారు. జనసేన పార్టీకి చెందిన గంగాధర్, చింతలప్ప అడ్డుకునే ప్రయత్నం చేశారు. వీరిపై వైకాపా నాయకులు దాడి చేశారు. పోలీసులు గ్రామానికి చేరుకుని ఇద్దరు యువకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆతర్వాత వైకాపా ఎంపీటీసీ సభ్యుడు అక్కడికి చేరుకుని రాత్రి 11 గంటల సమయంలో మరో జేసీబీతో చేదబావిని పూడ్చివేయించారు.

# పల్లె మార్కెట్ల ఏర్పాటుకు ప్రభుత్వ యోచన

ధరూరు: గ్రామీణాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం పంచాయతీల పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. ఇప్పటికే పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, వర్మీ కంపోస్టు తయారీ యూనిట్లను ఏర్పాటు చేసింది. హరితహారంలో భాగంగా వన నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, పల్లె దవాఖానాలు కూడా ఏర్పాటయ్యాయి. తాజాగా ఉద్యాన, కూరగాయల పండించే రైతులకు స్వగ్రామంలో చేయూతనివ్వటం, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించటానికి కసరత్తు మొదలు పెట్టింది. పల్లె మార్కెట్ల పేరుతో ఊరూరా కూరగాయల క్రయ విక్రయ కొనుగోలు దుకాణాల ఏర్పాటుకు గ్రామీణాభివృద్ధిశాఖ ద్వారా చర్యలు చేపట్టాలని యోచిస్తుంది. ఇందుకనుగుణంగా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది. మండల కేంద్రాల్లో ప్రతీ వారం సంతలు జరుగుతుంటాయి. ఇక్కడ వర్షాకాలంలో తడుస్తూ, ఎండా కాలంలో మండుటెండలోనే క్రయవిక్రయాలు చేసుకోవాల్సి ఉంటుంది. అది కూడా వారానికి ఒక రోజు మాత్రమే ఉండటంతో పండించిన కూరగాయలను మిగతా రోజుల్లో పట్టణ మార్కెట్లకు తరలించాల్సిన



పరిస్థితి ఉంది. అక్కడ కమీషన్‌దారులు చెప్పిన ధరకే విక్రయించాల్సిన దుస్థితి ఉంది. దీంతో రైతులు సరైన ధరలు లభించక నష్టపోతున్నారు. దీనికి చెక్ పెట్టడానికి ప్రభుత్వం పల్లె మార్కెట్లను తెరపైకి తెచ్చింది. వీటి ఏర్పాటుతో పంచాయతీలకు శాశ్వత ఆదాయం సమకూరనుంది. గ్రామీణాభివృద్ధిశాఖ ద్వారా గతంలో ఉపాధిహామీలో వీటిని ప్రతిపాదించినా అడుగు పడలేదు. కూరగాయల విక్రయాలే కాకుండా కుల వృత్తులు చేసే వారి ఉత్పత్తులు విక్రయించనున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**